Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
2-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 51

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు

ఏదో రకంగా జైలుకు పంపాలని చూస్తున్నారు

మీడియా సమావేశంలో కెటిఆర్ వ్యాఖ్యలు

పార్టీ నేతలు, అభిమానుల న్యూ ఇయర్ శుభాకాంక్షలు



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): కసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయటానికి బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ మరిన్ని విజయాలు సాధించాలని

మిగతా 2లో



## 926 కోట్లు తాగేసింధ్రు!

నాలుగురోజుల్లో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు

30వ తేదీన అధికంగా రూ.402 కోట్ల లిక్కర్ సేల్స్

ఒక్క డిసెంబర్ నెలలోనే రూ.4,000 కోట్ల అమ్మకాలు

హైదరాబాద్: నూతన సంవత్సరారంభం సందర్భంగా రాష్ట్రంలో జరిగిన మద్యం అమ్మకాలు ప్రభుత్వానికి కిక్కెక్కించాయి.

- మిగతా 2వ పేజీలో



2లో

## మేడ్చల్.. శామీర్‌పేటకు మెట్రో!

పొడిగింపునకు సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్.. ఉత్తర ప్రాంతవాసులకు కొత్త సంవత్సర కానుక

ప్యారడైజ్-మేడ్చల్, జేబీఎస్-శామీర్‌పేట.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్

మూడు నెలల్లో డీపీఆర్.. హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి సీఎం రేవంత్ ఆదేశం

ఫలించిన మేడ్చల్ మెట్రో సాధన సమితి పోరాటం.. ముఖ్యమంత్రి ప్రకటనపై హర్షం

## పని చేయని వారిని ఉపేక్షించేది లేదు

అంటూ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇకపై పార్టీ నేతలకు ఎక్కువ సమయమిస్తా.. అందరి రిపోర్టు కార్డు నా దగ్గరుంది

నా గురించి మీరనుకున్నట్టే.. మీ గురించి

కింది స్థాయి నేతలు అనుకుంటారు

స్థానిక ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేయనున్నాం!

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, కార్పొరేషన్

చైర్మన్లు 4 స్తంభాల్లా నిలబడి పనిచేయాలి

పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డోళ్లకే టికెట్లు

కుదరని చోట నామినేటెడ్ పోస్టుల్లో..

కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



హైదరాబాద్: 'నేను మారాను.. మీరూ మారాలి'అంటూ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇకపై పార్టీ నాయకులకు ఎక్కువ సమయం కేటాయిస్తానని అన్నారు. నిరుటితో పోలిస్తే కొత్త ఏడాది తనలో మార్పు వచ్చిందన్నారు గత ఏడాదికి భిన్నంగా తాను బుధవారం ఉదయం నుంచి మంత్రులకు, ఇతర నేతలకు ఫోన్లు చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ వస్తున్నానని వెల్లడించారు.



## కొత్త ఏడాదిలో కొత్త ఆశలు

కమలదళం కార్యాచరణ ప్రణాళిక

రాష్ట్రంలో మరింత పట్టు పెంచుకునే దిశలో బీజేపీ ప్రయత్నాలు

మూడు ఎమ్మెల్సీ సీట్లలో గెలిచి బలం చాటడమే లక్ష్యం

2లో



## ఆర్ఎస్ఎస్ చీఫ్‌కు కేజ్రీవాల్ లేఖ..

బీజేపీపై సంచలన ఆరోపణలు



## సంక్రాంతికి స్పెషల్ ట్రైన్స్..

జనవరి 2 నుంచి బుకింగ్

2లో


## కూటమి ప్రభుత్వంతో భవిష్యత్‌పై భరోసా

తప్పుచేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం

2024 చరిత్ర తిరగరాసిన సంవత్సరం

అమరావతితో సినిమా రంగానికి మంచిరోజులు

మీడియా ఇష్టాగోష్ఠిలో సిఎం చంద్రబాబు



2లో

## రైతులకు కేంద్రం శుభవార్త

పంటల బీమా పథకాలకు కేటాయింపులు పెంపు

పీఎంఎఫ్‌బీవై, ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ పథకాల కొనసాగింపు

ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ ఆమోదం

డీఏపీపై వన్‌టైమ్ స్పెషల్ ప్యాకేజీ పొడిగింపునకు ఓకే

కొత్త ఏడాది మా తొలి భేటీ రైతు శ్రేయస్సుకు అంకితం

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మోదీ

న్యూఢిల్లీ,హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): దేశవ్యాప్తంగా రైతుల కోసం చేపట్టిన.. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేంద్ర కేబినెట్ తీర్మానం చేసింది.



2లో

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ భేటీలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు

(మొదటి పేజీ తరువాయి)

ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ అభిమానులు కెటిఆర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఫార్ములా ఈ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్ములా ఈరేస్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఏ తీర్పు వస్తుందో చూద్దామన్నారు. ఇందులో అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడది అని ప్రశ్నించారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈకేసులో ఈడీ ఎదుట ఈనెల 7న హాజరుపై తన లాయర్లు నిర్ణయిస్తారని తెలిపారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని..తనకు న్యాయస్థానాల పై నమ్మకం ఉందన్నారు. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. 'పాపం.. నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోంది. నాపై ఇది ఆరో ప్రయత్నం.. రేవంత్‌కు ఏమీ దొరకటం లేదు' అంటూ సెటైర్ విసిరారు. రూ. 600 కోట్ల సంగతి అటుంచితే.. ఒక్క పైసా కూడా అవినీతి లేదన్నారు.జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. రేసు కావాలని తాను నిర్ణయం తీసుకున్నాని.. వద్దనేది రేవంత్ నిర్ణయమన్నారు. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదన్నారు. ' నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. రేవంత్ రెడ్డి.. ఒక ముఖ్యమంత్రినా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ఎదురయ్యే చిన్న, చిన్న అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాది మెదటి హాఫ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు.. వచ్చే అక్టోబర్ వరకు




సమయముందని తెలిపారు. పార్టీ నేతలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. రైతుబరోసాతో రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తిరుగుబాటు రాబోతోందన్నారు. రైతుభరోసా కొందరకికే ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు అని ప్రశ్నించారు. బ్యాంకులను ముంచేటోళ్ళకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజిస్ట్రేష్రన్లు ఇవ్వాలని రేవంత్‌కు లేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వమే కోర్టులో కేసులు వేయిస్తోందన్నారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవాళ్ళకు రైతుభరోసా ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఊగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. ఆ తీర్పు వెలువడే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్.. హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిన్న (డిసెంబర్ 31) విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు ఈకేసు సంబంధించి హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి రేపు (జనవరి 2) ఈడీ ముందుకు విచారణకు హాజరుకానున్నారు. అలాగే జనవరి 3 ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హాజరవుతారు. వీరిద్దరి విచారణ మీద ఈనెల 7 కేటీఆర్ ఈడీ విచారణకు హాజరుకావాలా వద్దే అనేదానిపై నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# 926 కోట్లు తాగేసిండ్రు!

(మొదటి పేజీ తరువాయి)

వందల కోట్లల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. డిసెంబర్ నెలాఖరున 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల్లోనే ప్రజలు ఏకంగా రూ.926 కోట్ల విలువైన మద్యం తాగేశారు. ఈ మేరకు డిసెంబర్ నెల మద్యం అమ్మకాల వివరాలను బుధవారం తెలంగాణ ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ వివరాల ప్రకారం ఒక్క డిసెంబర్ నెలలోనే సుమారు రూ.4 వేల కోట్ల విలువైన మద్యం అమ్ముడు పోయిందని తేలింది. ఈ నెల చివరి రోజుల్లో 31న రూ.282 కోట్లు, 30న రూ.402 కోట్లు, 29న రూ.51 కోట్లు, 28న రూ.191 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. నూతన సంవత్సరం వేడుకల పేరిట అర్ధరాత్రిదాకా మద్యం దుకాణాలకు అనుమతులిచ్చి మందుబాబుల నుంచి భారీగా ఆర్జించినట్టు తేలింది. మద్యం అమ్మకాల ద్వారా భారీగా వచ్చిన ఆదాయాన్ని రైతు భరోసాకు ఉపయోగించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది. నూతన సంవత్సర వేడుకలకు ప్రత్యేక అనుమతుల ద్వారా ఎక్సైజ్ శాఖకు ఈ ఏడాది భారీ ఆదాయం సమకూరింది. 31న మొత్తం 287 ఈవెంట్లకు అనుమతులు ఇచ్చారు. వీటి ద్వారా రూ.56.46 లక్షల ఆదాయం సమకూరిందని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనే 243 అనుమతులు ఇచ్చినట్టు పేర్కొన్నారు. మిగతా జిల్లాల్లో 44 పర్మిషన్లు ఇచ్చినట్టు వెల్లడించారు. ఈవెంట్ అనుమతుల్లో రూ.2.50 లక్షలతో ఒకటి, రూ.లక్షతో మూడు, రూ.50 వేలతో 7 అనుమతులు ఇచ్చినట్టు చెప్పారు. నిరుడు డిసెంబర్ 31న 224 అనుమతులు ఇవ్వగా రూ.44.76 లక్షల ఆదాయం వచ్చినట్టు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతో భవిష్యత్‌పై భరోసా

అమరావతి,జనవరి1(ఆర్ఎన్ఎ): ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై మంచి అభిప్రాయం ఉంది. ప్రజల ఆలోచనలు, అవసరాల మేరకు పాలనా విధానాలను మార్చుకుంటున్నాం. అధికారులు కూడా ప్రజల ఆకాంక్షల మేరకు పనితీరు మార్చుకోవాలని సిఎం చంద్రబాబు అన్నారు. 2024.. చరిత్ర తిరగరాసిన సంవత్సరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లు ప్రజలు పడిన ఇబ్బందులకు విముక్తి కలిగిందని, ఇదే సమయంలో మీడియా కూడా ఇబ్బంది పడిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అందరికీ భవిష్యత్తుపై భరోసా వచ్చిందని పేర్కొన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చంద్రబాబు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కొందరు అధికారులు జగన్ మాటలు విని పనిచేశారని పేర్కొన్నారు. జగన్.. చివరకు అధికారులను కూడా గత ఐదేళ్లు బురద గుంతలో తోసేశారని విమర్శించారు.' ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సిలింగ్ ఇస్తున్నా. తప్పుడు పనులు చేయొద్దని వారిని పదేపదే హెచ్చరిస్తున్నా. సమాజానికి హానికరమైన వారిని మాత్రం వదిలేది లేదు. గతంలో రౌడీయిజం, మతకలహాలను అణచివేసినట్లే ఇప్పుడూ చేస్తాను. కొన్ని అంశాల్లో పార్టీ శ్రేణులు, నా అభిప్రాయాల్లో తేడా ఉంటోంది. కొందరు కార్యకర్తలు తమ అజెండాను నేను అమలు చేయాలని అనుకుంటున్నారు. జగన్ మాదిరిగా మేమూ తప్పులు చేస్తే ఎలా.. ప్రజలన్నీ గమనిస్తూనే ఉంటారు. నాకు నా ప్రజలే హైకమాండ్. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదు. గత విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు శ్రమిస్తున్నాం అన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభంతోనే.. ప్రత్యర్థులకు సరికొత్త వార్నింగ్ ఇచ్చారు. ఇక ఆట మొదలైందని.. ఎవరినీ వదిలిపెట్టబోనని స్పష్టమైన ప్రకటన చేశారు. బుధవారం నాడు మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు.. తాను జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే కొంతమందికి మిసరబుల్ ట్రీట్‌మెంట్ ఉంటుందని అన్నానని గుర్తు చేశారు. ఆ మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. అయితే, తాను రాజకీయ కక్ష తీర్చుకోబోనని.. తప్పు చేసిన వారిని మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. 1995 సీఎంను త్వరలో మీరే చూస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 'ఇక గేమ్ స్టార్ట్ అయ్యింది. సోషల్ మీడియా వ్యవహారంలో మీరు చూశారు కదా. మిగతా కేసులు కూడా అలానే డీల్ చేస్తాను. కేడర్ ఉద్దేశ్యం ఒకలాగా ఉంది. నా లక్ష్యం వేరుగా ఉంది. ఎందుకంటే.. నేను అందరి అభిప్రాయాలు తీసుకోవలి.

# ఆర్ఎస్ఎస్ చీఫ్‌కు కేజ్రీవాల్ లేఖ..

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు బీజేపీ డబ్బులు పంచుతోందని ఆమ్‌ఆద్మీపార్టీ(ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఎన్నికల ముందు డబ్బులు పంచుతున్న బీజేపీ విధానాన్ని సమర్థిస్తున్నారా అని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ను కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఈ మేరకు భాగవత్‌కు కేజ్రీవాల్ ఒక లేఖ రాశారు. బీజేపీ ఎన్నికల గెలుపు కోసం ఎన్నో తప్పులు చేస్తోందని లేఖలో కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీలో దళితుల ఓట్లను బీజేపీ తొలగిస్తోందని కేజ్రీవాల్ విమర్శించారు. వచ్చే ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీలో ఆప్, బీజేపీ మధ్య ఇప్పటికే రాజకీయం వేడెక్కింది. రెండు పార్టీల అగ్రనేతలు ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేల్చుకుంటున్నారు. ఎన్నికల కోసమే కేజ్రీవాల్ నకిలీ పథకాలను ప్రచారం చేస్తూ వాటిని ప్రవేశపెట్టినట్లుగా నటిస్తున్నారని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. తమ స్కీమ్‌లు చూసి బీజేపీ నేతలకు వణుకు పుడుతోందని ఆప్ నేతలు కౌంటర్ ఇస్తున్నారు. మరోవైపు ఆప్ నేతలు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) సక్సేనాను కూడా టార్గెట్ చేస్తున్నారు. సీఎం అతిషి, ఎల్జీ మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు తారాస్థాయికి చేరుకున్నాయి.

# సంక్రాంతికి స్పెషల్ ట్రైన్స్..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: సంక్రాంతికి హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్లాలనుకొనే ప్రయాణికులకు రైల్వే శాఖ తీపి కబురు చెప్పింది. పండగ రద్దీ దృష్ట్యా ఆరు ప్రత్యేక రైళ్లను నడపనుంది. కాచిగూడ –కాకినాడ టౌన్, హైదరాబాద్– కాకినాడ టౌన్ మధ్య ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ ప్రత్యేక రైళ్లు జనవరి 9, 10, 11, 12 తేదీల్లో రాకపోకలు సాగించనున్నాయి. ఈ రైళ్లకు టికెట్ రిజర్వేషన్ల బుకింగ్ సదుపాయం జనవరి 2వ తేదీ ఉదయం 8గంటల నుంచి అందుబాటులో ఉంటుందని సీపీఆర్వో ఎ.శ్రీధర్ వెల్లడించారు. కాచిగూడ – కాకినాడ టౌన్ రైలు (07653) జనవరి 9, 11 తేదీల్లో రాత్రి 8.30 గంటలకు కాచిగూడలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8 గంటలకు కాకినాడకు చేరుకోనుంది. అలాగే, కాకినాడ టౌన్ –కాచిగూడ రైలు (07654) ఈ నెల 10, 12 తేదీల్లో కాకినాడలో సాయంత్రం 5.10 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 4.30 గంటలకు కాచిగూడకు చేరుకోనుంది.

# రైతులకు కేంద్రం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఆవన్నీ రైతుల సంక్షేమం కోసమే కేంద్ర కేబినెట్ ఈ నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను మరింతగా మెరుగుపరచాలని నిర్ణయించారు. ఈ పథకం రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తెచ్చిందన్న కేంద్రం.. కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంచుతూ ఆమోదం తెలిపింది. దీంతో రైతుల పంటలకు మరింత రక్షణ లభించడంతో పాటు నష్టాల పట్ల ఆందోళన తగ్గనుంది. అలాగే, 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందజేసేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. 2025లో తొలి క్యాబినెట్ భేటీని ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు అంకితం చేశారన్న అశ్వినీ వైష్ణవ్.. రైతుల సంక్షేమం గురించి ఈ భేటీలో చర్చ జరిగిందన్నారు. రెండు పంటల బీమా పథకాలను కేంద్రం 2025–26 వరకు పొడిగించినట్లు తెలిపారు. వీటిని 15వ ఆర్థిక సంఘం కాలానికనుగుణంగా పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకాలకు 2020–21 నుంచి 2024–25 ఆర్థిక సంవత్సరం వరకు రూ.66,550 కోట్లు కేటాయించగా.. దాన్ని 2021–22 నుంచి 2025–26 ఆర్థిక సంవత్సరాలకు గాను రూ.69,515.71 కోట్లకు పెంచారు. ఈ పంటల బీమా పథకాల అమలులో సాంకేతికతను వినియోగించేందుకు రూ.824.77 కోట్ల కార్పస్‌తో ప్రత్యేక నిధి ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఈ టెక్నాలజీ వినియోగంతో పంట నష్టం అంచనాలను త్వరగా తెలుసుకోవడంతో పాటు క్లెయిమ్ సెటిల్‌మెంట్, వివాదాలను తగ్గించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. క్యాబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం మాది. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన రైతులు గర్వకారణం. 2025 మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేశాం. వారి విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు ఆనందంగా ఉంది' అని పేర్కొన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన తొలి రోజు భేటీ అయిన.. ఈ తొలి కేబినెట్‌ను రైతులకు అంకితం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ఇక ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల మంది రైతులు లబ్ది పొందుతున్నారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. డీఏపీ ఎరువులపై అదనపు భారాన్ని భరించాలని కేంద్రం నిర్ణయించిందని సోదాహరణగా ఆయన వివరించారు. 2014లో ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి గతేడాది వరకు.. అంటే 2024 చివరి వరకు.. ఎరువుల సబ్సీడీ కింద రూ. 11.9 లక్షల కోట్లను కేంద్రం ఖర్చు చేసింది. అదే విధంగా 2024లో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రైతుల కోసం రూ. 6 లక్షల కోట్ల విలువైన 23 కీలక నిర్ణయాలను కేంద్రం తీసుకుంది.

# సంక్రాంతికి స్పెషల్ ట్రైన్స్..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: సంక్రాంతికి హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్లాలనుకొనే ప్రయాణికులకు రైల్వే శాఖ తీపి కబురు చెప్పింది. పండగ రద్దీ దృష్ట్యా ఆరు ప్రత్యేక రైళ్లను నడపనుంది. కాచిగూడ –కాకినాడ టౌన్, హైదరాబాద్– కాకినాడ టౌన్ మధ్య ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ ప్రత్యేక రైళ్లు జనవరి 9, 10, 11, 12 తేదీల్లో రాకపోకలు సాగించనున్నాయి. ఈ రైళ్లకు టికెట్ రిజర్వేషన్ల బుకింగ్ సదుపాయం జనవరి 2వ తేదీ ఉదయం 8గంటల నుంచి అందుబాటులో ఉంటుందని సీపీఆర్వో ఎ.శ్రీధర్ వెల్లడించారు. కాచిగూడ – కాకినాడ టౌన్ రైలు (07653) జనవరి 9, 11 తేదీల్లో రాత్రి 8.30 గంటలకు కాచిగూడలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8 గంటలకు కాకినాడకు చేరుకోనుంది. అలాగే, కాకినాడ టౌన్ –కాచిగూడ రైలు (07654) ఈ నెల 10, 12 తేదీల్లో కాకినాడలో సాయంత్రం 5.10 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 4.30 గంటలకు కాచిగూడకు చేరుకోనుంది. హైదరాబాద్ –కాకినాడ టౌన్ రైలు (07023) జనవరి 10వ తేదీన సాయంత్రం 6.30గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.10 గంటలకు కాకినాడ చేరుకుంటుంది. తిరుగు పయనంలో ఈ రైలు (07024) జనవరి 11వ తేదీన రాత్రి 8గంటలకు కాకినాడలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, అనపర్తి, సామర్లకోట స్టేషన్ల మీదుగా రాకపోకలు కొనసాగించనున్నాయని రైల్వే శాఖ తెలిపింది.

# మేడ్చల్.. శామీర్‌పేటకు మెట్రో!

(మొదటి పేజీ తరువాయి)

వాస్తవానికి నగరంలో ప్రజా రవాణాలో అతి కీలకమైన మెట్రో రైలుకు విపరీతమైన డిమాండ్ పెరుగుతోంది. రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి తప్పించుకుని నిమిషాల వ్యవధిలో గమ్యస్థానాలకు చేరుకునే విధంగా దోహదపడుతున్న మెట్రో కోసం కొంతకాలంగా వివిధ ప్రాంతాల ప్రజలు పోటీ పడుతున్నారు. అధునాతన రవాణా వ్యవస్థ ద్వారా తమ పరిసరాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశిస్తున్నారు. ఈ క్రమంలో మహానగరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నార్త్‌సిటీకి మెట్రోను నడిపించాలని స్థానికులు కొన్ని నెలలుగా గట్టిగా కోరుతున్నారు. ఈ మేరకు 2024 జనవరి 29న మేడ్చల్ మెట్రో సాధన సమితి పేరుతో ప్రత్యేక ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.

**నార్త్‌సిటీలో ఈ కారిడార్లకు డిమాండ్..**

హైదరాబాద్‌కు ఉత్తర ప్రాంతంలో ఉన్న ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్–బోయిన్‌పల్లి పోలీసస్టేషన్–మిలిటరీ డెయిరీఫామ్ రోడ్డు–కొంపల్లి–మేడ్చల్ వరకు (22 కిలోమీటర్లు), జేబీఎస్ నుంచి శామీర్‌పేట్–తూముకుంట వరకు (19 కిలోమీటర్లు), తార్నాక నుంచి ఈసీఐఎల్–నాగారం–కీసర వరకు (20 కిలోమీటర్లు), బోయిన్‌పల్లి పోలీసస్టేషన్ నుంచి మూసాపేట్ వై జంక్షన్–బాలానగర్–సూరారం–గండిమైసమ్మ వరకు (21 కిలోమీటర్లు) మెట్రో కారిడార్లను నిర్మించాలని మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు కోరుతూ వస్తున్నారు. రెండో దశలోనే ఈ పనులను చేపట్టాలని, తద్వారా స్థానికులకు మెట్రో రైలు రవాణా సౌకర్యం లభించడంతోపాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని పేర్కొంటున్నారు.



# కొత్త ఏడాదిలో కొత్త ఆశలు

హైదరాబాద్: కొత్త ఏడాదిలో ప్రజల మద్దతును కూడగట్టి, అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా మారాలనే లక్ష్యసాధన దిశగా కమలదళం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 8 సీట్లలో, అంతకు ముందు అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లలో గెలిచి రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీగా ఎదిగిన బీజేపీ, నూతన సంవత్సరంలో అదే ఒరవడిని కొనసాగించాలని ఉవ్విళ్లూరుతోంది. ఏడాది ప్రథమార్థంలో సంస్థాగతంగా బలోపేతం కావడంతో పాటు క్షేత్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల నుంచి చేరికలుండేలా చూడటం, త్వరలో జరగనున్న గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో గణనీయ సంఖ్యలో సీట్లు సాధించడం, మూడు ఎమ్మెల్సీ సీట్లలో (రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్) గెలిచి రాజకీయంగా బలాన్ని చాటడం అనే లక్ష్యాన్ని రాష్ట్ర నాయకత్వం నిర్దేశించుకుంది.

**ఎంపీ ఎన్నికల్లో పడిన ఓట్లే ఆలంబనగా..**

లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 ఎంపీ సీట్లలో బీజేపీ అభ్యర్థులు 77,43,947 ఓట్లు (36 శాతం) సాధించిన నేపథ్యంలో.. ప్రజా సమస్యలపై గొంతెత్తడం ద్వారా వచ్చే నాలుగేళ్లలో (2028 అసెంబ్లీ ఎన్నికల కల్లా) రాష్ట్రంలో అధికార సాధన దిశగా అడుగులు వేయాలని ఆ పార్టీ నిర్ణయించింది. నిరంతరం ప్రజల్లోనే ఉంటూ సమస్యలపై పోరాడాలని భావిస్తోంది. జాతీయ పార్టీ అండదండలు పూర్తిస్థాయిలో ఉండడంతో పాటు కేంద్ర హోంశాఖ మంత్రి, పార్టీ అగ్రనేత అమిత్‌షా ప్రత్యక్ష పర్యవేక్షణ కూడా ఉన్నందున.. పార్టీ దీర్ఘ, స్వల్పకాలిక లక్ష్యాల సాధన దిశగా రాష్ట్రంలోని యావత్ పార్టీ యంత్రాంగం పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందనే అభిప్రాయం నాయకుల్లో వ్యక్తమౌతోంది. స్థానిక ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో వివిధ వర్గాల ప్రజల మద్దతును కూడగట్టడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి పట్టభద్రులు, ఉపాధ్యాయుల్లోనూ తమ బలం చాటాలని బీజేపీ భావిస్తోంది. పోలింగ్ బూత్ కమిటీల ఏర్పాటు ఇప్పటికే పూర్తికాగా.. జనవరి నెలంతా సంస్థాగతంగా మండల, జిల్లా అధ్యక్షుల ఎన్నిక పూర్తిచేసుకుని, వచ్చేనెల మొదటివారం కల్లా రాష్ట్ర పార్టీకి కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది.

# శరతుల పేరుతో రైతుల నోట్లో మట్టికొట్టే యత్నం

## రైతుభరోసాపై హరీష్ రావు విమర్శలు

**సంగారెడ్డి,(క్రైమ్ మిర్రర్):** శరతుల పేరిట రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'పత్తి, చెరకు, పసుపు పంటలకు ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇస్తామంటున్నారు. కొండలు, గుట్టలు సాగు చేసే వారికి రైతు భరోసా రాదని చెబుతున్నారు. ఇప్పుడు రైతు భరోసాకు కూడా శరతులు పెడుతున్నారు.రైతు భరోసా కోసం రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకుంటారంట. బడా కంపెనీలు, కార్పొరేట్ వ్యాపారులకు మాత్రం ఎలాంటి శరతులు ఉండవు. రైతులను దోషిగా నిలబెట్టే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు? రైతులను మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఏ దరఖాస్తు లేకుండా భారాస ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. కాంగ్రెస్ నాయకుల చుట్టూ రైతులు



తిరగాలని ఈ ప్రభుత్వం చూస్తోంది. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పినట్టు ఎకరానికి రూ.15వేల చొప్పున ఇవ్వాలి. వానాకాలం, యాసంగి పంటలకు కలిపి ఒకేసారి రూ.15వేల చొప్పున ఇవ్వాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



# మిడ్జిల్ మండల కేంద్రంలో దుర్ఘటన

## ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో మహిళ సజీవ దహనం

**మహబూబ్‌నగర్, (క్రైమ్ మిర్రర్):** ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో ఓ మహిళ సజీవ దహనమైన సంఘటన కలకలం రేపింది. మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండల కేంద్రంలో ఘటన చోటుచేసుకుంది. బుధవారం తెల్లవారుజామున కొత్త సంవత్సరం రోజునే ఈ ఘటన జరగడంతో ఆ ఇంట్లో తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన తుప్పుడ యాదమ్మ (55) కూతురు నాగమ్మతో కలిసి గత కొంతకాలంగా రేకుల ఇంట్లోనే నివాసం ఉంటోంది. నాగమ్మకు ఆరోగ్యం బాగలేక గత రెండు రోజులుగా పక్కనే ఉన్న తమ్ముడు తిరుపతయ్య ఇంట్లో ఉంది. ఇంట్లో ఒంటరిగా ఉంటున్న యాదమ్మ మంగళవారం అర్ధరాత్రి దాటాక రేకుల షెడ్డులోని స్విచ్ బోర్డులో షార్ట్ సర్క్యూట్‌తోచెలరేగిన మంటలు దుప్పట్లకు అంటుకుని ఇంట్లో విపరీతంగా మంటలు చెలరేగాయి. గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న యాదమ్మ నిద్రలో తప్పించుకోలేక ఆ మంటల్లో సజీవదహనమైంది. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు ఇంటి నుండి పొగలు రావడం చూసిన చుట్టుపక్కలవారు యాదమ్మ కొడుకు తిరుపతయ్యకు సమాచారం ఇవ్వగా మంటలను ఆర్పి చూసేసరికి అప్పటికే తల్లి పూర్తిగా కాలిపోయి ఉంది. ఈ ఘటనపై మృతురాలి కుమారుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సంధ్య థియేటర్ ఘటనలో వివరణ ఇవ్వండి

## జాతీయ మానవ హక్కుల కమిషన్ నోటీసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సంధ్య థియేటర్ ఘటనలో వివరణ ఇవ్వాలని తెలంగాణ డీజీపీ, హైదరాబాద్ సీపీకి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) నోటీసులు జారీ చేసింది. డిసెంబరు 4న పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి న్యాయవాది రామారావు.. ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. ప్రీమియర్ షోకి అల్లు అర్జున్ రావడం, పోలీసులు లాఠీఛార్జ్ చేయడం వల్లే తొక్కిసలాట జరిగి రేవతి మృతి చెందిందని, బాలుడికి తీవ్ర గాయాలయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కమిషన్ సంధ్య థియేటర్ ఘటనపై సీనియర్ ర్యాంక్ పోలీసు అధికారితో విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఘటనపై నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది.

# అపహరణకు గురైన వ్యాపారవేత్త హత్య

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ పంజాగుట్టలో అపహరణకు గురైన వ్యాపారవేత్త విష్ణురూపాని హత్యకు గురయ్యాడు. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. డిసెంబరు 29న పంజాగుట్టలో విష్ణురూపాని అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎస్ఆర్ నగర్‌లోని బుద్ధనగర్‌లో ఓ గది నుంచి దుర్వాసన వస్తుండటంతో బుధవారం స్థానికులు పోలీసులకు సమాచారమందించారు. ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించగా.. గదిలో విష్ణురూపాని మృతదేహం పడి ఉంది. గదికి బయట నుంచి తాళం వేసి ఉండటంతో హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# కొంపల్లిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

## పలు రెస్టారెంట్లలో అపరిశుభ్ర వాతావారణం గుర్తింపు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నగరంలోని కొంపల్లిలో వివిధ రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు జరుపగా, కొన్ని రెస్టారెంట్లు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించడం లేదని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఉలవచారు, మల్నాడు కిచెన్, ట్రైన్ థీమ్ రెస్టారెంట్ లలో తనిఖీలు నిర్వహించారు అధికారులు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఈ రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించిన తర్వాత నిబంధనలను పూర్తిగా అనుసరించడం లేదని అధికారులు తెలిపారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు, కొన్ని రెస్టారెంట్లలో కంట్రోల్డ్ ఫుడ్ పద్ధతులు పాటించడం లేదని తెలిపారు. రేట్లతో సహా, ఈ రెస్టారెంట్లలో నాన్ వెజ్ ఐటమ్స్ లో సింథటిక్ ఫుడ్ కలర్స్ కలిపినట్లు అధికారుల గుర్తించారు. ఇది ఆహార పదార్థాలకు హానికరం కలిగిస్తాయని, ముఖ్యంగా ఆరోగ్యపరమైన రుగ్మతలు కలుగ చేస్తాయని తెలిపారు.

# భగీరథమ్మ చెరువులో కూల్చివేతలు సక్రమమే

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** :ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో కూల్చివేతలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమర్థించారు. నిబంధనలు పాటిస్తూనే ఆక్రమణలు కూల్చివేశామని ప్రకటించారు. 'నీటి వనరుల్లోని నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయవచ్చు. ఇటీవల జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఇదే అంశంపై తీర్పు ఇచ్చింది. చట్టాలను పాటిస్తూ, కోర్టులను గౌరవిస్తూనే ఆక్రమణలు తొలగిస్తున్నాం. మానవతా దృక్పథంతో 24 గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చాం' అని రంగనాథ్ వివరించారు. హైదరాబాద్ ఖాజాగూడలోని బ్రహ్మనికుంట ప్రాంతంలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీసింది. దీనిపై గతంలో హైడ్రా కమిషనర్‌కు స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే కొనసాగిస్తున్నారని, ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఖాజాగూడలో చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతమంటూ నిర్మాణాలను కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య తదితరులు మంగళవారం అత్యవసరంగా భోజన విరామ సమయంలో విచారించాలంటూ (లంచ్ మోషన్) పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నం.18/ఇలో 12640 చదరపు గజాల స్థలంలో నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారన్నారు. హైడ్రా తరఫు న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి వాదనలు



వినిపిస్తూ.. హైడ్రా అధికారులు అక్కడ విచారించిన తరువాతే చర్యలు చేపట్టారన్నారు. జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అనుమతుల్లేకుండా పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టారన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటలే సమయం ఇస్తారా అంటూ న్యాయమూర్తి నిలదీశారు. కనీసం బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని అన్నారు. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని ప్రశ్నించారు. తాజాగా నోటీసులు జారీ చేసి పిటిషనర్ల వివరణ తీసుకున్నాక.. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల్లేకుండా పిటిషనర్లు ప్రహరీ సహా ఏవైనా నిర్మాణాలు చేపట్టినట్లయితే వాటిని జీహెచ్ఎంసీ కూల్చివేయవచ్చని పేర్కొంటూ పిటిషన్‌పై విచారణను మూసివేశారు. హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ వివరణ ఇచ్చారు.



# జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

## సౌకర్యాలపై ప్రయాణికులతో మంత్రి పొన్నం ఆరా

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్‌లో ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ పరిశీలించారు.. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్ లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.. క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఏశిబ లో ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్శిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడారు. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు. బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు . షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.. స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒకవేళ అలాంటి పిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.. డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించారు.. ఎ÷-లాట్ ఫాం లను పరిశీలించారు. ఎ÷-లాట్ ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి ఇతర అధికారులు ఉన్నారు..

# రాచకొండ పరిధిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

## దాదాపు 619 కేసులు నమోదు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దేశ వ్యాప్తంగా న్యూఇయర్ సంబరాలు అంబరాన్ని అంటాయి. న్యూఇయర్ సందర్భంగా యువత ఎంతో ఉత్సాహంగా సెలబ్రేట్ చేసుకున్నారు. కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. న్యూఇయర్ వేడుకల్లో నో ఆల్కహాల్ అంటూ పోలీసులు చెప్పినప్పటికీ పట్టించుకోలేదు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తాగి వాహనాలు నడిపిన వారి పనిపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మందు సేవించిన వారిని పట్టుకున్నారు. వారిపై కేసులు కూడా నమోదు చేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి.పెద్ద సంఖ్యలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు పోలీసులు. బుదవారం ఉదయం వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. మందు సేవించి వాహనం నడిపిన అనేక మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తనిఖీల్లో మద్యం సేవించిన అనేక మంది పోలీసులకు చిక్కారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 619 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. మల్కాజ్‌గిరి డివిజన్‌లో 230 కేసులు నమోదు కాగా భువనగిరి డివిజన్లో 84 కేసులు నమోదయ్యాయి. అలాగే ఎల్బీనగర్లో 232 కేసులు నమోదు అవగా.. మహేశ్వరంలో 47 కేసులు నమోదయ్యాయి. మరోవైపు పంజాగుట్టలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన పోలీసులు పెద్ద షాకే తగిలింది. వెంగల్‌రావు పార్క్ వద్ద మద్యం సేవించి వెళుతుండగా ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. సదరు వ్యక్తికి బ్రీత్ ఎన్‌లైజర్ టెస్ట్ నిర్వహించగా.. అందులో వచ్చిన సంఖ్య చూసి పోలీసులు అవాక్కయ్యారు. బ్రీత్ ఎనలైజర్ టెస్ట్‌లో 550 రీడింగ్ నమోదు అయ్యింది. 550




ఆల్కహాల్ రీడింగ్ రావడంతో ఆశ్చపోవడం పోలీసుల వంతైంది. వెంటనే ఆ వ్యక్తిపై కాప్స్ కేసు నమోదు చేశారు. అయితే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికి 550 పాయింట్స్ వచ్చిన ఆ వ్యక్తి మాత్రం.. తాను రేవంత్ అన్న తాలూకా అంటూ పోలీసుల ఎదుట బుకాయింపుకు దిగాడు.

# సిద్ధి వినాయక ఆలయంలో హరీశ్‌రావు పూజలు

**సంగారెడ్డి, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతంలో స్వయంభూ సిద్ధివినాయక ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రేజింత్‌లో స్వయంభూ సిద్ధివినాయక 225వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ పాలక మండలి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..స్వయంభూ సిద్ధి వినాయక జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సిద్ధి వినాయకుడు దినదినము ఆకారం పెంచుకుంటూ ఇక్కడికి వచ్చే భక్తుల కోరికలు నెరవేరుస్తూ వస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మహారాష్ట్ర, ఆస్ట్రేలియా నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చి స్వామి దర్శనం చేసుకుంటున్నారని



తెలిపారు. ప్రతి సంవత్సరం సిద్ధి వినాయక జయంతి ఉత్సవాలు గొప్పగా జరగడం సంతోషకరమైన విషయం. స్వామివారి పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొనడం మరింత సంతోన్ని ఛ్చిందన్నారు. ఇలాంటి విశిష్టత ఉన్న సిద్ధి వినాయకుడిని మరెక్కడా మనం చూసి ఉండమన్నారు. నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించానన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు, తదితరులు ఉన్నారు.

# పెనుబల్లి బిసి కాలనీలో దొంగల బీభత్సం

## పలు ఇళ్లల్లో చోరీకి పాల్పడ్డ దొంగలు

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని పెనుబల్లి మండలం బిసి కాలనీలో దొంగలు మంగళవారం అర్ధరాత్రి బీభత్సం సృష్టించారు. జనసంచారం మధ్య జరిగిన ఈ దొంగతనం కలకలం రేపింది. వరుసగా మూడు ఇళ్ళలో చోరీకి పాల్పడిన దుండగులు 25 గ్రాముల బంగారం, 38 వేల రూపాయల నగదు, ఓ మొబైల్ ను అపహరించారు. ఈ సంఘటనతో కాలనీ వాసులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. దొంగతనం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరి కూడా లేకపోవడం దొంగలకు సులభంగా పని చేసింది. కాలనీలోని చుట్టుపక్కల ప్రాంతాల్లో అర్ధరాత్రి చాలా మంది ప్రజలు బయట ఉండటంతో ఈ దొంగతనం జరిగినది. అయితే కేవలం కొద్దిసేపటికే విషయం బయటకు వెలుగు చూసింది. దొంగలు ఎటు పారిపోయారు అనేది అర్థంకాకపోవడంతో, కాలనీ వాసులు పోలీసులకు సమాచారమిచ్చారు. కాలనీ వాసులు సమాచారం అందించి ఆ తర్వాత పోలీసుల సహకారంతో విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, కాలనీలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని వారు చెప్పారు. కాలనీ వాసులు ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారి ప్రాంతంలో పోలీస్ పహారా ఉన్నా, ఇలాంటి ఘటనలు సంభవించడంతో భయభ్రాంతులకు లోనవుతున్నారు. పోలీసులు దొంగలను త్వరగా పట్టుకోవాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

## ఎడిటోరియల్



# రైతుభరోసాపై కొలిక్కిరాని కసరత్తు

### ఏడాదవుతున్నా విధివిధానాలపై అస్పష్టత

### వరుసభేటీలు తప్ప నిర్ణయంలో ఆలస్యం

రైతుభరోసాపై ఇప్పటికీ ప్రభుత్వం వద్ద స్పష్టత కానరావడం లేదు. అసలుసిసలు రైతులకే భరోసా అని ప్రచారం చేస్తున్నా..అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వడం లేదు. ఏడాదైనా విధివిధానాలు రూపందించలేదు. భూమి ఉన్నంత మాత్రాన భరోసా ఇవ్వకుండా సన్నచిన్నకారు రైతులను గుర్తించి ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ఖజానాపై భారం లేకుండా చేయాలి. సంక్రాంతి పండుగ తర్వాతే అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించగా.. దీని అమలు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినా విధివిధానాలపై స్పష్టత లేదు.సాగుభూమికే రైతు భరోసా ఇవ్వాలనే యోచనలో ఉన్న ప్రభుత్వం ఎన్ని ఎకరాల వరకూ అమలు చేయాలనే దానిపై ఓ స్పష్టతకు ఇంకా రానట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మరోసారి భేటీ అయ్యి చర్చించనుంది. అటు.. ట్యాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసాకు అనర్హులుగా ప్రకటించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. గూగుల్ డేటా, శాటిలైట్ ఆధారంగా సాగు విస్తీర్ణం లెక్కించేందుకు పలు కంపెనీల నుంచి సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. సచివాలయంలో రైతు భరోసాపై ఆదివారం సబ్ కమిటీ భేటీ అయ్యింది. కమిటీ ఛైర్మన్ భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, కమిటీ సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. రైతు భరోసా ఇచ్చేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. రానున్న యాసంగి పంటకు రైతు భరోసా అందించేందుకు ఖరారు చేయాల్సిన విధి విధానాలపై మంత్రులు కసరత్తు చేశారు. పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకూ రైతు భరోసా అందించిన తీరు.. క్యాబినెట్ సబ్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన క్రమంలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, అధికారులు సేకరించిన సమాచారంపై సుదీర్ఘంగా చర్చించారు. అయితే, రైతు భరోసా విధి విధానాలపై మరోసారి భేటీ కావాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారమే ముందుకు వెళ్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 'ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఇచ్చి తీరుతాం. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రభుత్వం రూ.72,659 కోట్లు కేటాయించింది. రైతు రుణ మాఫీ కింద 2 నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్ల నగదును రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేలా రైతుల సంక్షేమానికి కృషి చేసేందుకు వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రైతువేదికలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని నిర్ణయించారు.110 రైతు వేదికల్లో రూ.4 కోట్లకు పైగా నిధులు వెచ్చించి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేశారు. పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుంది. ఈ ఏడాది లక్ష ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2023 - 24 ఏడాదికి ఆయిల్ సాగు పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.80.10 కోట్లు విడుదల చేయగా.. రాష్ట్ర వాటా కలుపుకొని మొత్తంగా రూ.133.5 కోట్లు విడుదల చేశాం. రైతుల నుంచి కొనుగోలు చేసే సన్నధాన్యానికి 500 బోనస్ ప్రకటించారు. అయితే రైతులకు ఇకముందు రుణమాఫీలు లేకుండా స్పష్టమైన వ్యవసాయ విధానలతో ముందుకు సాగాల్సి ఉంది. ఇకపోతే ఖరీఫ్ రైతులకు తెలంగాణ ప్రభుత్వం చేదు వార్త వినిపించింది. ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వబోమని తెలిపింది. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. రైతు భరోసాకు బదులుగా ప్రతీ సన్న ధాన్యం పండించిన రైతుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని తుమ్మల ప్రకటించారు. పంట వేసిన రైతుకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుగా ఆయన తెలిపారు. వ్యవసాయం చేయని వారికి రైతు భరోసా ఇవ్వబోమని తేల్చి చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వలేము. మార్పులకు అనుగుణంగా రైతులను మారుస్తాం. ఆర్థిక వెసులుబాటు లేకపోయినా ముఖ్యమంత్రి రుణమాఫీ అంశాన్ని తన భుజాన వేసుకున్నారు. గతంలో వైఎస్సార్ హయాంలో 70 వేల కోట్ల రుణమాఫీ చేశారు. పంటల బీమా గతంలో లేకపోయినప్పటికీ ఇప్పుడు రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రతీ రైతు పంటకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందని, రాష్ట్రంలో పండే అన్ని పంటలను ఎంఎస్పీ ప్రకారమే కొనుగోలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన అన్ని పంటలను కేంద్రం కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అయితే వ్యవసాయ రంగం, రైతుల విషయంలో కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు అమలు చేసితీరుతామన్నారు.

# రుణాల గవేతదారులపై చర్యలేవీ !

**మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశాన్ని దాటిన పలువురు బ్యాంక్ రుణాల ఎగవేతదారులను ఇప్పటికీ పట్టుకోలేక పోయారు. విజయమ్ మాల్యా,నీరవ్ మోడీ వంటివారు విదేశాల్లో తలదాచుకుని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. రుణాలను ఎగవేసి నింపాదిగా దేశం దాటినా వారిని వెనక్కి రప్పించలేక పోయారు.**

అప్పులు చేసి ఎగవేసి, దేశం విడిచిన వారి బతుకులే హాయిగా ఉన్నాయి. దేశంకోసం కష్టపడి పనిచేస్తూ ఉన్న ప్రజలు మాత్రం పన్నుల ఊబిలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. పన్నులు, ధరల భారతంతో దేశం అతలాకుతలం అవుతోంది. దివంతగత ప్రధాని మన్మోహన్ పదేళ్ల కాలం నాటి పరిస్థితులకు మోడీ పదేళ్ల పాలను తేడాను గమనిస్తే ..ధరలు, పన్నులు ఎంతగా పెరగాయో గమనించవచ్చు. ఆర్‌బిఐ అందించిన లెక్కల ప్రకారమే 2020లో 2,154 గా ఉన్న ఉద్దేశపూర్వక ఎగవేతదారులు 2024కి వచ్చేసరికి 2,664కు పెరిగిపోయారు.బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేసే కార్పొరేట్ల నుంచి వాటిని రికవరీ చేయడానికి బదులు, ఈ కంపెనీలకు ప్రతి యేటా లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తోంది. అదే సమయంలో దేశానికి అన్నం పెట్టే రైతులు సంక్షోభంలో ఉన్నారు, వారి రుణాలను మాఫీ చేయమంటే కుదరదు పొమ్మంటోంది. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లకు ప్రజల సొమ్ము దోచిపెట్టడం వల్ల బ్యాంకులకు కలిగే నష్టాలను భర్తీ చేసేందుకు డిపాజిట్లపై వడ్డీ రేట్ల తగ్గింపు, మినిమమ్ బ్యాలెన్స్ లేకుంటే పెనాల్టీలు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే రుణాలపై అధిక వడ్డీ వసూలు వంటి పద్ధతులు అవలంభిస్తున్నాయి. బ్యాంకులను ముంచేస్తున్న వారిపై మాత్రం ఎలాంటి క్రిమినల్ ప్రొసీజర్స్ ఉండడం లేదు. బ్యాంకులకు వీరు ఎగ్గొట్టిన మొత్తం ఈ కాలంలో లక్షా 52 వేల 860 కోట్ల రూపాయల నుంచి లక్షా 96 వేల కోట్ల 441 కోట్ల రూపాయలకు చేరింది. ఇదంతా సామాన్యులు బ్యాంకుల్లో చేసుకున్న డిపాజిట్ల సొమ్మే. ఇప్పటికీ బ్యాంకు మొత్తం డిపాజిట్లలో 75 శాతం దాకా సామాన్యుల నుంచి సేకరించినవేనని ఆర్‌బిఐ నివేదికలే చెబుతున్నాయి. సామాన్యులు దాచుకున్న సొమ్మును లూటీ చేస్తున్న ఆర్థిక నేరగాళ్లలో చాలా వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సన్నిహితులైన వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలే. ఈ రుణ ఎగవేతదారుల్లో చాలా మంది నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినవారున్నారు. ఇటువంటి వారిని శిక్షించాల్సిన ప్రభుత్వం, ఆర్‌బిఐలే వారికి రక్షణగా ఉంటున్నాయి.



సామాన్యులు, మధ్యతరగతి డిపాజిటర్లు పొదుపు చేసిన సొమ్ము ఉద్దేశపూర్వక ఎగవేతదారుల పాలవుతోంది. బ్యాంకులకు రుణబకాయిలు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఎగవేసే క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లు మోడీ ఏలుబడిలో రోజురోజుకూ పెరిగిపోతున్నారు. 2023 జూన్ 3న ఆర్‌బిఐ జారీ చేసిన సర్క్యులర్‌లో ఉద్దేశపూర్వక ఎగవేతదారులు, ఆర్థిక మోసాలకు పాల్పడినవారితో రాజీ ఒప్పందాలు కుదుర్చుకోవాలని బ్యాంకులకు సూచించింది. 2016లో తీసుకొచ్చిన దివాలా కోడ్ బ్యాడ్ లోన్స్‌ను థర్డ్ పార్టీకి విక్రయించాలని బ్యాంకులను ఆదేశిస్తోంది. మాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా దాఖలు చేసిన అర్జీకి ప్రతిస్పందనగా టాప్ 100 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారుల వివరాలను ఆర్‌బిఐ వెల్లడించి చేతులు దులిపేసుకుంది. 2018లో దేశం విడిచి పారిపోయిన నీరవ్‌మోడీకి చెందిన గీతాంజలి జెమ్స్ బ్యాంకులకు రూ.8,516 కోట్లు బకాయి పడింది. ఇదే అత్యధిక మొత్తం ఎగవేతదారుగా ఉంది. ఇప్పుడే కాదు, ఇంతకుముందు కూడా అది భారీగా రుణాన్ని ఎగవేసింది. ఎన్ని సార్లు ఎగవేసినా ఏమీ కాదు అన్న వాతావరణాన్ని ప్రభుత్వమే కల్పించాక ఎగవేత దారులు పెరగకుండా ఎలా ఉంటారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాఫీ చేసిన రుణాలు అక్షరాలా 16.11 లక్షల కోట్ల రూపాయలు. అంతకుముందు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పదేళ్లలో మాఫీ చేసినదాంతో పోల్చితే ఇది ఎనిమిది రెట్లు ఎక్కువ. వామపక్షాల ఒత్తిడి ఫలితంగా యుపిఏ-1 ప్రభుత్వం అప్పట్లో రూ. 60 వేల కోట్ల మేర వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తే ఇది దండగమారిన చర్యగా గగ్గోలు పెట్టిన 'ప్రధాన స్రవంతి మీడియా' ఈ రుణ ఎగవేతలపై ఒక్క ముక్క కూడా ప్రస్తావించడం లేదు. అమెరికా లాంటి దేశాల్లో పారుబకాయిలు ఒక శాతం కంటే తక్కువగా ఉంటే భారత్‌లో ఇది 7.85 శాతంగా ఉన్నాయి. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో వ్యవసాయ రంగానికి 40 శాతం ఇవ్వాలి. కానీ, 12 శాతానికి మించి ఇవ్వడం లేదు. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్ల పట్ల వున్న ప్రేమ వ్యవసాయంపై మోడీ ప్రభుత్వానికి లేదనడానికి ఇదొక నిదర్శనం. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒక వైపు ప్రైవేటీకరిస్తూ, ఇంకో వైపు ఉన్న బ్యాంకులను కూడా దివాలా తీయించే చర్యలు ప్రభుత్వం చేపడుతోంది. దీనికి వ్యతిరేకంగా బ్యాంకు సిబ్బంది పలుమార్లు సమ్మె చేసినా ప్రభుత్వం లెక్కచేయడం లేదు. ఈ స్థితిలో బ్యాంకులకు పెద్ద యెత్తున రుణాలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారి నుంచి తిరిగి రాబట్టేలా చూసేందుకు బ్యాంకు ఉద్యోగులతోబాటు ప్రజలు పెద్దయెత్తున ఉద్యమించాలి. ఆర్థిక నేరగాళ్లను బోనులో నిలబెట్టాలి. అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థపై భారం తప్పుతుంది. ఇకపోతే పన్నుల విధానం సవరించకుండా ముందుకు సాగలేం. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. రూపాయి విలువ రోజురోజుకూ దిగజారుతోంది. ఈ పరిస్థితిలో పివి అనుసరించిన మార్గం మేరకు మరో ఆర్థికవేత్త రావాల్సి ఉంది. అప్పుడే భారత్ ఆర్థికరంగం పురోగమించగలదు.

# జమిలి ఎన్నికల కోసం వైకాపాలో తొందర

### త్వరగా అధికారం దక్కుతుందనే ఆశ

### కూటమి ప్రభుత్వం విఫలమైందన్న ప్రచారం

అమరావతి,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): సమిలి ఎన్నికలు త్వరగా రావాలని మోడీకన్నా..జగనే ఎక్కువగా కోరుకుంటున్నారు. ఎంత త్వరరగా ఎన్నికలు వస్తే తాను అంత త్వరగా సిఎం అయిపోతానని కలలు కంటున్నారు. అందుకే విద్యుత్ ఉద్యమంతో అడుగులు వేశారు. ఈప్రభుత్వంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నారని విమర్శలకు పదును పెట్టారు. సమిలి ఎన్నికలు వస్తే కూటామి ప్రభుత్వం కూలి పోవడం ఖాయమని పార్టీ నేతలు బహిరంగంగానే ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి కేవలం ఆరు నెలలు మాత్రమే అయ్యింది. చేసిన అప్పులను,తప్పులను వెలికి తీసే ప్రయత్నంలో గత వైకాపా అవినీతి భారీగా బయటపడుతోంది. ఈ క్రమంలో వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి సార్వత్రిక ఎన్నికల యుద్ధంలో ఘోర పరాజయం తర్వాత మరో యుద్దానికి సిద్ధం కావాలంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మళ్లీ శాసనసభ ఎన్నికలకు నాలుగున్నరేళ్ల సమయం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సైతం దాదాపు మరో ఏడాది సమయం ఉంది. ప్రస్తుతం ఎన్నికల సమయం కాకపోయినా ప్రభుత్వంపై యుద్దానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వైసిపి కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జగన్ అడుగులు వేస్తున్నారు. అదే సమయంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తి చేసుకున్న క్రమంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల విశ్వాసం కోల్పోయిందని విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లు చర్చ జరుగుతున్న వేళ వైసీపీ నేతలు మాత్రం ప్రభుత్వంపై విమర్శలతో ముందుకు సాగుతున్నారు. ఓ వైపు విద్యుత్ రంగం దివాళా, బియ్యం కుంభకోణం వంటివన్నీ బయటపడుతున్నాయి. ఆనాటి మంత్రుల అవనితి తన్నుకు వస్తోంది. ఈ క్రమంలో వైసీపీ సీనియర్లు ఒక్కొక్కరు వైసీపీకి గుడ్‌బై చెబుతున్నారు. వలసలను నివారించడంలో జగన్ విఫలమయ్యారనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు.. వారిని చురుకుగా ఉంచేసేదుకు జగన్ తన వంతు ప్రయత్నాలు ప్రారంభించారు.

# ఊరిస్తున్న మంత్రివర్గ విస్తరణ

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నది. తర్వాత మంత్రి వర్గ విస్తరణ రేపుమాపు ఉంటుందంటూ ఏడాదికాలంగా వినిపిస్తున్నా.. ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటనా లేదు. ఢిల్లీకి ఎన్ని చక్కర్లు కొట్టినా సిఎం రేవంత్‌కు మోక్షం కలగడం లేదు. ఆయన అభ్యర్థనలను అధినేతలు పట్టించుకోవడం లేదు. మంత్రి పదవిపై ఎమ్మెల్యేలు ఎన్నో ఆశలు పెట్టుకోగా.. సాగదీత పరిస్థితిలో రోజుకొకరు తెర మీదకు వస్తున్నారు. రేసులో నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆందోళనలు చేస్తున్నారు.త్వరలో మంత్రివర్గ విస్తరణ అంటూ వార్తలు వస్తుండడం..టీవీ సీరియల్‌ను తలపిస్తున్నాయని ఆ పార్టీ నేతలే గుసగుసలాడుకోవడం గమనార్హం.మంత్రి పదవిని ఆశిస్తున్న వారంతా కళ్లలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలు తీవ్రంగా ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఏడాదిగా ఇదే విషయమై ఢిల్లీ దాకా పైరవీలు చేస్తున్నారు. రోజుకొకరు తెర మీదికి వచ్చి మంత్రి పదవిని ఆశిస్తున్న నేపథ్యంలో పోటీ రోజురోజుకూ పెరుగుతున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఆశించడం తప్పేం కాదన్నట్లుగా ఏఐసీసీ దాకా మంత్రి పదవి కోసం ఎమ్మెల్యేలు కాని వారు కూడా దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. దీంతో మొదటి జాబితాలోనే పేరున్న వారిలో ఈ కొత్త పరిణామాలు ఒకింత ఇబ్బందికి గురి చేస్తున్నాయి. చూస్తుండగానే ఏడాది కాలం కరిగి పోయింది. మంత్రి పదవిని ఆశిస్తున్న వారంతా కళ్లలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలు తీవ్రంగా ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఏడాదిగా ఇదే విషయమై ఢిల్లీ దాకా పైరవీలు చేస్తున్నారు. రోజుకొకరు తెర మీదికి వచ్చి మంత్రి పదవిని ఆశిస్తున్న నేపథ్యంలో పోటీ రోజురోజుకూ పెరుగుతున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరుగుతోంది.ఆశించడం తప్పేం కాదన్నట్లుగా ఏఐసీసీ దాకా మంత్రి పదవి కోసం ఎమ్మెల్యేలు కాని వారు కూడా దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. దీంతో మొదటి జాబితాలోనే పేరున్న వారిలో ఈ కొత్త పరిణామాలు ఒకింత ఇబ్బందికి గురి చేస్తున్నాయి. చూస్తుండగానే ఏడాది కాలం కరిగి పోయింది. ప్రభుత్వం వస్తే పదవి గ్యారంటీ అని కొందరు మొదట్నుంచి ఆశిస్తూ వస్తున్నారు. కానీ అందుకు విరుద్ధమైన పరిస్థితి ఇప్పుడు ఎదురవుతోంది. ఏకంగా దళిత సామాజిక వర్గం కోటాలో మంత్రి పదవిని ఆశిస్తున్నట్లు కొందరు చెప్పుకుంటున్నాయి. ఇలా ఎవరికి వారు మంత్రి పదవి కోసం తలబడుతుండడంతో రాజకీయం రసవత్తరం గా మారింది. 2024 సంక్రాంతి నుంచి మొదలైన ఈ పోటీ 2025 సంక్రాంతి వస్తున్నా ముగింపు కార్డు మాత్రం పడలేదు. 2023, డిసెంబర్ 7న పది మంది మంత్రులతో కలిసి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. తదనంతరం రేపు మాపు అంటూ వాయిదాలు మినహా ఆశావహులకు భరోసా దక్కడం లేదు. ఇకపోతే మంత్రివర్గంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ఎవరికీ అమాత్యయోగం కలుగలేదు. దీంతో ఉమ్మడి జిల్లాకు పెద్ద దిక్కులేకుండా పోయింది. నలుగురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఎవరికీ మంత్రివర్గంలో స్థానం లభించలేదు. అసలు మంత్రి వర్గ విస్తరణ ఉంటుందా అనేది జవాబు లేని ప్రశ్నగా మిగిలింది. సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సుదర్శన్ రెడ్డికే మంత్రి యోగం తథ్యమన్న సంకేతాలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయి. పెద్దాయనకే అమాత్య యోగం దక్కుతుందని అంతా అనుకుంటున్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమేనంటూ సుదర్శన్ రెడ్డి కూడా అనేక సందర్భాల్లో చెప్పుకుంటున్నప్పటికీ ఎప్పుడన్నది తెలియడంలేదు. ఏ పదవీ లేకుండానే ఎమ్మెల్యేగానే కొనసాగుతుండడంతో జిల్లాకు చెందిన సీనియర్ ఎమ్మెల్యేకు సైతం మింగుడు పడటం లేదు. శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సమయంలోనే ఇదే తనకు చివరి ఎన్నికలుగా సుదర్శన్ రెడ్డి ప్రకటించుకున్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో వాస్తవానికి సుదర్శన్ రెడ్డికి ఎవ్వరూ పోటీలేరు. గెలిచిన నలుగురు ఎమ్మెల్యేల్లో సీనియారిటీ, కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఆయనకే అర్హతలు ఉన్నాయి. అయినప్పటికీ మంత్రి పదవి విషయంలో మాజీమంత్రికి అవకాశం దక్కడం లేదు. కొద్ది కాలం క్రితం వరకు మంత్రి పదవి వచ్చేస్తుందనుకుని ఆయన కొంత దూకుడు ప్రదర్శించారు. ఉమ్మడి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో సమీక్షలు, సమావేశాలు నిర్వహించి హల్‌చల్ చేశారు. తీరా మంత్రి వర్గ విస్తరణలో జాప్యంతో కినుక వహించి అంటి ముట్టనట్లుగానే ఉంటున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# మాలధారణ నియమాల తోరణం

## మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఏకభుక్త భోజనం, ఉపవాసం, బ్రహ్మీగడియాల్లో స్నానం, పూజక్రతువు నిర్వహించడం అంతా ప్రకృతి నియమాలను పాటించటమేనని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బడంగ్ పేట్ కార్పొరేషన్ నాదర్ గుల్ గ్రామంలో జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ, ఇరుముడి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41 దినాలకు పైగా ఎంతో నిష్ఠతో ఉండటం వల్ల గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు మంచి ఆరోగ్యం సమాజానికి ఇస్తున్నారని కొనియాడారు. నిత్య జీవితంలోనూ మంచి అలవాట్లను కొనసాగిస్తే పేరు, ప్రఖ్యాతి, అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని గుర్తు చేశారు. నేడు ప్రజలకు డబ్బు కంటే ఆరోగ్యం ముఖ్యమని అన్నారు. పూజక్రతువుకు హాజరైన లక్ష్మారెడ్డికి గురుస్వామి అశోక్ సహా ఇతర స్వాములు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, యెల్మేటి అమరేందర్ రెడ్డి, బంగారు బాబు, శంకర్ గురుస్వామి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అశోక్, ఆనందరెడ్డి, సుభాన్ యాదవ్, వెంకటేష్ యాదవ్, నవారు మల్లారెడ్డి, మర్రి లింగారెడ్డి, వెంకటేష్ గౌడ్, నర్సింహా చారి, హనుమంతరావు గురుస్వామి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజలంతా ఆనందోత్సవాలు, సుఖసంతోషాలతో ఉండాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలంతా ఆనందోత్సవాలు, సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపల్ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అలాగే గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపీపీ తలారి మల్లేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, పార్టీ నాయకులు శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలిగా దుద్దేళ్ల రమాదేవి

### ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా ఆర్యవైశ్య మహాసభ

**బాలాపూర్ (బాలాపూర్ క్రైమ్):** మిర్రర్ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం అధ్యక్షురాలిగా బడంగ్ పేట్ కు చెందిన దుద్దేళ్ళ రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మంగళవారం లక్ష్మీ కన్వేషన్ హాల్లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షురాలి పదవి అప్పగించినందుకు జిల్లా నాయకులకు, తనకు ఈ పదవి రావడానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. తాను ఇప్పటికే బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సంఘం అధ్యక్షురాలిగా భాద్యతలు నిర్వర్తిస్తున్నానని, జిల్లా స్థాయిలో కూడా మహాసభ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళల చైతన్యం, అభ్యున్నతి కొరకు తనవంతు కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆమె తెలిపారు. మహాసభ కమిటీ, మండల స్థాయి మహిళా సంఘాల సహాయంతో మహిళా సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళి జిల్లా సంఘానికి మంచి గుర్తింపు తేవడానికి కృషి చేస్తానని అన్నారు. జనవరి 5న చంపాపేట్ సామ సరస్వతి గార్డెన్ లో జరిగే జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ఆర్యవైశ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రశేఖర్, డైరెక్టర్ ఓంప్రకాష్ తదితరులున్నారు.


## ప్రజల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తున్నాం

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, సురేష్‌గౌడ్, పాపయ్యయాదవ్‌లు బుధవారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకోని బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చోరవ తీసుకుంటున్నామన్నారు. నెలకొన్న ప్రధాన సమస్యలపై ముఖ్యమంత్రికి ఎప్పటికప్పుడు వివరిస్తు తగిన నిధులు మంజూరు చేయిస్తు అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో నాయకులు ఉన్నారు.



## ఘనంగా హైదర్షాకోట్ శాంతినగర్‌లో నూతన సంవత్సర వేడుకలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. హైదర్షాకోట్ శాంతినగర్ కాలనీ వాసులు ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులంతా తమతమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం అందరూ కలిసి కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వేధిరే బ్రదర్స్

### ఎంఎల్ఏ దృష్టికి కొంపల్లి గ్రామ సమస్యలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన వేదిరే మేఘరెడ్డి, విజేందర్ రెడ్డి స్థానిక మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొంపెల్లి గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు సమస్యలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,పెద్ద చెరువు ,వీధిలైట్ల ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు..గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన..

### మునుగోడు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి.రహీం షరీఫ్



**హైదరాబాద్,జనవరి01(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ హైదరాబాదులో కలిసి పుష్పాంజలితో శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీ సోదరులకు అనునిత్యం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారని తెలిపారు.

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన- యూత్ కాంగ్రెస్ నాయకులు రామిడి శ్రవణ్ రెడ్డి

**చిట్యాల, జనవరి 01(క్రైమ్ మిర్రర్):** భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు రామిడి శ్రవణ్ రెడ్డి. అనంతరం 1000 నోట్ బుక్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బొకేలు శాలువాల కన్నా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ బుక్స్, పెన్నులు ఇవ్వడం సంతోషమైన విషయం అని కొనియాడారు... ఈ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... ఈ కార్యక్రమంలో నాయకులు పర్వతం వేణు, మాంద్ర వెంకన్న,మహమ్మద్ అత్తహార్, వనం చంద్రశేఖర్, తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది..




# ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాల శ్రేయస్సుకు సిపిఎం పార్టీ జెండా పాటుపడుతుంది

## సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య

## ఆరాంఘర్ చౌరస్తాలో సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ.



**గండిపేట్(క్రైం మిర్రర్):** సిపిఎం పార్టీ జెండా ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాల శ్రేయస్సు కోసం, అభివృద్ధి కోసం పాటుపడుతుందని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య పేర్కొన్నారు. ఆరాంఘర్ చౌరస్తాలో సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు కాలే రాజు అధ్యక్షతన సిపిఎం పార్టీ నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పగడాల యాదయ్య ముఖ్య అతిథిగా హజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇతర బూర్జువా పార్టీలు కేవలం రాష్ట్రాలకు, దేశాలకు మాత్రమే పరిమితం అవుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ మాత్రమే ప్రపంచంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలను సమూలంగా సమానత్వంతో చూస్తున్నా ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఈ మధ్యకాలంలో దేశంలో గతంలో ఎన్నికలు జరిగితే శ్రీలంకలో కేవలం మూడు శాతం ఉన్న కమ్యూనిస్టు పార్టీ అక్కడ ఉన్నటువంటి బూర్జువా పార్టీల విధానం వల్ల ప్రజలు ఇబ్బందికి గురై ఈ మధ్యలో జరిగిన ఎన్నికల్లో దేశ ప్రధానిని కమ్యూనిస్టు పార్టీగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కానీ భారతదేశంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ముద్దు ముద్దు పేర్లతో దేశ సంపదను మొత్తం బడా పెట్టుబడిదారులకు తాకట్టు పెడతా ఉందన్నారు. విద్య, ఉపాధి, వైద్యం, పేద ప్రజల నిర్మూలన గాలికి వదిలేసిందన్నారు. కులము మతము పేరుతో దేశానికి ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. దాంతో పాటు గతంలో ఉన్నటువంటి బి ఆర్ ఎస్ ప్రభుత్వ ఆధీనంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ఎకరాల కొద్ది భూమి కబ్జాకు గురి కావడం జరిగిందన్నారు. బస్తీల్లో కాలనీలో ఉన్నటువంటి ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాల మధ్యలో ఉన్నటువంటి స్థలాలు కబ్జాకు గురయ్యాయి ఆ భూమిని ప్రస్తుతం ఉన్నటువంటి ప్రభుత్వం కాపాడాలన్నారు. గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల పోరాటాలు చేసిన సందర్భంలో కేసులు పెట్టి లోపల వేయడం జరిగిందన్నారు. అయినా సిపిఎం ముందుండి పోరాడుతుందన్నారు. ఎన్నికల్లో ఆరోగ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాప్ ను తీసుకువచ్చి తక్కువ కమిషన్ తో కార్మికుల ఉపాధి కల్పించే విధంగా చర్య తీసుకోవాలన్నారు. వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వసతి కల్పించాలన్నారు. చాలామంది విద్యార్థులు చదువుకొని ఉపాధి లేక పరిశ్రమలలో లేకపోతే ట్రాన్స్పోర్ట్ కార్మికులుగా, బిల్డింగ్ కార్మికులుగా పనిచేస్తున్నారు. చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు ఎప్పటికప్పుడు అనువదించుకొని ప్రజల సమస్యల పోరాటాలలో పాల్గొనాలన్నారు. నిరంతరం సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ఆయన విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్, మండల కమిటీ సభ్యులు ఎస్.రామ్మోహన్రావు, ఎన్. జంగయ్య, బచ్చలకూర స్వామి, భాస్కర్, అరంఘర్ చౌరస్తా ఆటో ట్రాన్స్ పోర్ట్ యూనియన్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, జాంగిర్ శివా నాయక్, శ్రీనివాస్, యాదగిరి, అనిల్, దేవర నరసింహ, సలీం, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో న్యూ ఇయర్ వేల విస్తృతంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు..

### గోదావరిఖని, మంచిర్యాల, పెద్దపల్లి పట్టణలలో క్షేత్ర స్థాయిలో సందర్శించిన పోలీస్ కమీషనర్

### విధులలో ఉన్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పోలీస్ కమిషనర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

**క్రైమ్ మిర్రర్ పెద్దపల్లి ప్రతినిధి జనవరి 2 :** గోదావరిఖని పట్టణలోనీ గాంధీ చౌక్, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ లో పెద్దపల్లి పట్టణం లో విధులలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బంది కి మరియు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ గోదావరిఖని, పెద్దపల్లి పట్టణం లో మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. మంచిర్యాల డీసీపీ భాస్కర్, అడ్మిన్ అడిషనల్ డీసీపీ రాజుతో కలిసి గోదావరిఖని ఏసీపీ రమేష్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ఇతర అధికారులను పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది కి సూచించారు. నూతన సంవత్సరం వేడుకల్లో ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా డ్రంక్ అండ్ డ్రైవ్. తనిఖీలు నిర్వహించినట్లు, శాంతి భద్రతలకు భంగం కలుగకుండా కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు గొడవలు కు తవివ్వకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సీపీ పేర్కొన్నారు. మద్యం సేవించి పట్టు బడిన వారికీ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

## న్యూ ఇయర్ సందర్బంగా శిల్పారామం లో పోటెత్తిన సందర్శకులు...



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ లో ని శిల్పారామం లో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా మరియు అలహాదా వాతావరణం కోసం బుధవారం శిల్పారామం లో పోటెత్తిన సందర్శకులు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నృత్య దర్శకులు కళారత్న కే వి సత్యనారాయణ శిష్యబృందం అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని సిన్సినాటి నగరానికి చెందిన చదలవాడ శ్రీల హ్యాంధవి, చదలవాడ శ్రీద వరాలి మరియు లోహిత చలసాని, అక్షర, వర్ష శృతి, శివాత్మిక, జ్యోతి చే కూచిపూడి నృత్య ప్రదర్శన శ్రీ గణపతిని సేవించరాదే, నందకిశోరుడు, సత్య శ్రీకృష్ణ ప్రణయ గాధ, మోహిని భస్మాసుర నృత్య రూపకం అంశాలను ప్రదర్శించారు. మరియు శ్రీమతి సంధ్య రాజు శిష్య బృందం కూచిపూడి నృత్య లో పుష్పాంజలి, జతిస్వరం, కొలువైతేవారంగా సాయి, ఒకపరి కొకపరి, కుంతలరావాలి తిల్లాన అంశాలను శ్రియ, శ్రావణి, ప్రద్యోత, సహిష్ణ,హాసిని, సాయి మొద్రితి లు ప్రదర్శించి మెప్పించారు.

## గొల్లూరి రాజేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించిన సీనియర్ అడ్వకేట్ నక్క రవీందర్



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రానికి చెందిన వివేకానంద యూత్ నాయకులు గొల్లూరి శ్రీనివాసులు సతీమణి గొల్లూరి రాజేశ్వరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న సీనియర్ అడ్వకేట్ నక్క రవీందర్, స్థానిక వికనంద యూత్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# ఏ ఆసరా లేని నిరుపేదలకు అండగా నిలిచిన గాంధీజీ ఫౌండేషన్

### ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం

### గాంధీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోడి శ్రీనివాస్, అరుణ దంపతులు







**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలో గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించి నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 22 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం బుధవారం రోజు స్థానిక గాంధీజీ విద్యా సంస్థల యందు పదమూడవ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు నిరుపేదల సమక్షంలో కేకు ను కట్ చేసి వారికి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరి పోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ, ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, మా ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, వెంకటేశ్వర్లు, రమేష్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో న్యూ ఇయర్ వేల విస్తృతంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు..

### గోదావరిఖని, మంచిర్యాల, పెద్దపల్లి పట్టణలలో క్షేత్ర స్థాయిలో సందర్శించిన పోలీస్ కమీషనర్

### విధులలో ఉన్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పోలీస్ కమిషనర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** గోదావరిఖని పట్టణలోనీ గాంధీ చౌక్, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ లో పెద్దపల్లి పట్టణం లో విధులలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బంది కి మరియు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ గోదావరిఖని, పెద్దపల్లి పట్టణం లో మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. మంచిర్యాల డీసీపీ భాస్కర్, అడ్మిన్ అడిషనల్ డీసీపీ రాజుతో కలిసి గోదావరిఖని ఏసీపీ రమేష్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ఇతర అధికారులను పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది కి సూచించారు. నూతన సంవత్సరం వేడుకల్లో ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా డ్రంక్ అండ్ డ్రైవ్. తనిఖీలు నిర్వహించినట్లు, శాంతి భద్రతలకు భంగం కలుగకుండా కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు గొడవలు కు తవివ్వకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సీపీ పేర్కొన్నారు. మద్యం సేవించి పట్టు బడిన వారికీ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.



# ముఖ్యమంత్రి సహాయనిధి వల్ల పేదలకు ఎంతో మేలు

### ఈ అవకాశాన్ని నిజమైన లబ్ధిదారులు వినియోగించు కొవాలి

### స్పష్టం చేసిన ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 01 :** నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులు ముఖ్యమంత్రి సహాయనిధికి ధరకాస్తు చేసుకోగా వారికి మంజూరైన రెండు లక్షల ముప్పై రెండు వేల రూపాయలు మంజూరు అయ్యాయి. ఇట్టి చెక్కులను ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు సార కిషోర్ గౌడ్ కి అందజేశారు. పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి తొ ఎంతొ మేలు జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. అవకాశం ఉన్నపుడు పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిజమైన పేదలకు ఈ సహాయం ఎంతో మేలు చేస్తుందని ఆమె చెప్పారు.

# భీమా కొరెగావ్ అమరవీరుల త్యాగం మరువలేనిది

### ముచ్చర్ల లో బీమా కోరెగావ్ మహర్ యుద్ధ అమర వీరులకు నివాళులు

### అంటరాని తనం, కులవివక్ష, శ్రమదోపిడిని వ్యతిరేకించిన మహర్ యుద్ధ వీరులు

### సామాజిక ఉద్యమ నాయకులు మీనంపల్లి కిషన్ రావు





**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 01 :** భీమా కొరెగావ్ అమరవీరుల త్యాగం మరువలేనిదని. సామాజిక ఉద్యమ నాయకులు, తుర్కల ఖానపూర్ మాజీ ఎంపిటిసి మీనంపల్లి కిషన్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ముచ్చర్ల లో బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి బీమా కోరెగావ్ మహర్ యుద్ధ అమర వీరులకు నివాళులర్పించారు. 1818 జనవరి ఒకటిన 28000 మంది పీశ్వా సైన్యానితో వీరోచితంగా పోరాడి 5000 మంది పీశ్వాలను హతమార్చిన పోరాటంలో అసువులు బాసిన 250 మంది మహర్ యుద్ధ వీరుల త్యాగం మరువలేనిదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా శౌర్య దీవస్ గొప్పతనాన్ని ఆయన గుర్తు చేశారు. 207 ఏళ్ళ క్రితం పీష్వా బ్రాహ్మణులు మహర్ల పై కొనసాగించిన అంటరానితనం, కులవివక్ష శ్రమదోపిడిని వ్యతిరేకించడంతో జరిగిన ఆనాటి విరోచిత పోరాటానికి చిహ్నంగా మహారాష్ట్ర లోని పూనా సమీపంలో బీమా నది ఒడ్డున బీమా కోరేగావ్ లో నిర్మించిన అమర వీరుల సంస్మరణ స్థూపం అని యాది చేసుకున్నారు. ఆ మహర్ యుద్ధ వీరుల కు గుర్తుగా ఏర్పరుచుకున్న స్తూపం వద్దకి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రతి ఏట నివాళులు అర్పించేందుకు వెళ్ళేవారని ఆయన గుర్తచేశారు. సామాజిక న్యాయం అందరి హక్కని, అది సాధించేందుకు ఎందరో మహానుభావులు చేసిన కృషి వల్లే మనం ఈ స్థాయిలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు రాగిబోగుడ నర్సిహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీనంపల్లి సదానందం, తాల్క సుధాకర్, సీహెచ్ రాజు, గునుకుట్ల లింగం, తాలుక ఎల్లాదాసు తదితరులు పాల్గొన్నారు.




# 16 మంది టీచర్లపై వేటు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మీ, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మీ, కిరణ్కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లడంతో.. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ స్పందించలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు. యాదాద్రి జిల్లాలో 16 మంది ప్రభుత్వ టీచర్లను విధుల్లో నుంచి తొలగించారు. వీరు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడంతో డీఈవో ఇటీవల నోటీసులిచ్చారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# చరిత్రలో కేసీఆర్ నిలిచిపోతారు

### ఎవరి వల్ల కానిది కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమైంది

### మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రం బాగు : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** చరిత్రలో కేసీఆర్ ఎప్పటికీ నిలిచిపోతారని, ఎవరి వల్ల కానిది కేసీఆర్ వల్లే సాధ్యం అయిందని అది అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఆంగ్ల నూతన సంవత్సరం మొదటి రోజున తెలంగాణ భవన్‌కు విచ్చేసి బీఆర్ఎస్ నాయకత్వం మొత్తం ఇక్కడ కొలువుదీరి బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉంది. మనందరం మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నది ఒక్కటే.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే ఒకే ఒక్క కోరితో గట్టిగా పని చేస్తున్నాం. కేసీఆర్ నాయకత్వంలో మన పార్టీ మరిన్ని విజయాలు నమోదు చేయాలని, ప్రజల ఆశీస్సులు పూర్తిస్థాయిలో తిరిగి పొందాలని, మనకు ఎదురయ్యే అడ్డంకులు ఎదుర్కొనే శక్తి ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని, మీ కుటుంబాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. కులమతాలకు అతీతంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ దేశం, రాష్ట్రం ఎల్లవేళలా ప్రశాతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్‌కు గులాబీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహముద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** టీజీ టెట్ 2024 అర్హత పరీక్షలను ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలకు 2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్ హాల్ టికెట్లు 2024. అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

# పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన కేటీఆర్

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన 2025 క్యాలెండర్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహముద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.



# వైజాగ్ సెంట్రల్ జైల్లో కలకలం

### సెల్‌ఫోన్లను పాతిపెట్టిన ఖైదీలు

**విశాఖపట్నం,(క్రైమ్ మిర్రర్):** వైజాగ్ సెంట్రల్ జైల్లో మొబైల్ ఫోన్లు దొరకడం ఏపీ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. రెగ్యులర్ తనిఖీల్లో భాగంగా పెన్నా బ్యారక్ సమీపంలో పోలీసులకు నాలుగు అడుగుల లోతులో పాతిపెట్టిన ఓ ప్యాకెట్ కనిపించింది. పెన్నా బ్యారక్ సమీపంలోని పూల కుండీల వద్ద భూమిలో 4 అడుగుల లోతులో ఈ ఫోన్లను కవర్‌లో పెట్టి పాతిపెట్టారు. వాటిపై రెండు రాళ్లు కప్పి పైన పూల కుండీని పెట్టారు. అనుమానాస్పదంగా కనిపించడంతో దాన్ని పరిశీలించగా అందులో రెండు సెల్‌ఫోన్లు, ఒక పవర్ బ్యాంక్, రెండు చార్జింగ్ వైర్లు, ఫోన్ బ్యాటరీ కనిపించాయి. సెల్‌ఫోన్లు దొరకడంతో పోలీసులు అప్రమత్తమై వాటిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ సెల్‌ఫోన్లలో సిమ్ కార్డులు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ విషయం తెలియగానే వైజాగ్ సీపీ శంఖబ్రత బాగ్చీ రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. సిమ్ కార్డులు దొరికన పెన్నా బ్యారక్‌లో రౌడీ షీటర్ హేమంత్ కుమార్ ఉన్నట్లుగా తెలుస్తోంది. విశాఖ సెంట్రల్ జైలు వివాదాలపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పందించారు. సెంట్రల్ జైల్లో పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. వ్యవస్థలు ఏ స్థాయిలో నిర్వీర్యమయ్యాయో అర్థమవుతోందని అన్నారు. జైల్లో గంజాయి, సెల్‌ఫోన్ల ఘటనపై సమగ్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# ఒంటినిండా బంగారంతో శ్రీవారిని దర్శించుకున్న భక్తుడు

### సోషల్‌మీడియాలో వీడియో వైరల్

**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** న్యూ ఇయర్ సందర్భంగా తిరుమల శ్రీవారిని ఓ భక్తుడు దర్శించుకోవడం ఇప్పుడు వైరల్‌గా మారింది. ఏడుకొండల వాడిని రోజుకు లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారు కదా.. అందులో వింత ఏముందని అనుకుంటున్నారా! వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంలో వింత లేదు.. అయితే వచ్చిన భక్తుడు ఒంటి నిండా బంగారంతో రావడమే ఇప్పుడు అందర్నీ ఆకట్టుకుంటుంది. హైదరాబాద్‌కు చెందిన తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి కొండా విజయ్ కుమార్ మంగళవారం నాడు ఇంటి నిండా బంగారంతో తిరుమలకు వచ్చాడు. దాదాపు 5 కిలోల బంగారు ఆభరణాలను ధరించి అతను శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా క్యూలైన్‌లో వేచి ఉన్న విజయ్‌కుమార్ ధరించిన భారీ ఆభరణాలు.. మిగతా భక్తుల దృష్టిని ఆకర్షించాయి. మెడలో, చేతికి ఉన్న భారీ ఆభరణాలను భక్తులు ఆసక్తిగా పరిశీలించారు. అయితే బంగారంపై తనకు ఆసక్తి ఎక్కువ అని.. అందుకే ఇలా భారీ ఆభరణాలు చేయించుకుని, ధరిస్తున్నానని విజయ్‌కుమార్ తెలిపారు.

### విజయవాడలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురి మృతి

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీలోని విజయవాడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. విజయవాడలోని మార్టూరు మండలం దేగరమూడి సమీపంలో లారీ బైక్‌ను ఢీ కొట్టింది. బైక్‌పై వెళ్తున్న ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారు. మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ మంత్రి పేర్నినాని సతీమణికి మరోసారి నోటీసులు



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** మచిలిపట్నం ప్రైవేట్ గోదాం నుంచి రేషన్ బియ్యం మాయం కేసులో వైసీపీకి చెందిన నాయకుడు, మాజీ మంత్రి పేర్నినాని సతీమణి జయసుధకు పోలీసులు మరోసారి నోటీసులు అందజేశారు. నిన్న రాత్రి పోలీసులు పేర్నినాని ఇంటికి వెళ్లగా ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో గోడకు నోటీసు అంటించి వెళ్లిపోయారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు బందరులోని ఆర్.పేట పోలీస్‌స్టేషన్‌కు రావాలని నోటీసులో పేర్కొన్నారు. ఇదే కేసులో పేర్ని జయసుధకు కోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. బెయిల్ మంజూరు సందర్భంగా పోలీసుల విచారణకు సహకరించాలని జడ్జి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే నలుగురిని విచారించి అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. నిన్న పేర్నినానిపై ఏ- 6 నిందితుడని పోలీసులు తాజాగా కేసు నమోదు చేయగా ఏపీ హైకోర్టులో లంచ్ మోషన్‌లో పేర్నినాని ముందస్తు పిటిషన్ దాఖలు చేశారు. పరిశీలించిన కోర్టు ఈ కేసులో నానిపై వచ్చే సోమవారం ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# మద్యం మత్తులో కరెంట్ స్తంభం ఎక్కిన యువకుడు

### హాయిగా తీగల మీద నిద్ర.. ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆపేసిన స్థానికులు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** పీకలదాకా తాగిన తర్వాత మందుబాబులు వేసే చిందులు అన్నీ ఇన్నీ కావు.. వాళ్లు చేసే చేష్టలు నభూతో న భవిష్యత్తు అనిపించేలా ఉంటాయి. న్యూఇయర్ వేళ ఓ మందుబాబు చేసిన పని కూడా ఇప్పుడు అలాగే ఉంది. డిసెంబర్ 31కి దావత్ అని ఫుల్లుగా తాగిన ఓ మందుబాబు ఏకంగా పోల్ ఎక్కి కరెంటు తీగలపైనే పడుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.



# ఆల్ టైమ్ హై రికార్డుకు బుమ్రా

దుబాయ్: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా బ్యాటర్లకు ముచ్చెమటలు పట్టిస్తున్న భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా.. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అత్యున్నత రికార్డును సాధించాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకుల్లో బుమ్రా.. 907 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాన కొనసాగుతున్నాడు. గతం లో భారత్ నుంచి అశ్విన్ మాత్రమే 904 రేటింగ్ పాయింట్లు సాధించగా తాజాగా బుమ్రా ఆ రికార్డును బ్రేక్ చేసి సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియా పేసర్లు జోష్ హాజిల్‌వుడ్, పాట్ కమిన్స్ టాప్-3లో ఉన్నారు. జైస్వాల్ ఒక ర్యాంక్ మెరుగుపరుచుకుని నాలుగో ర్యాంక్‌కు చేరాడు.



## దవాఖాన నుంచి కాంబ్లీ డిశ్చార్జి

పుణె: ఆరోగ్య సమస్యలతో గత వారం పుణెలోని ఓ దవాఖానలో చేరిన భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లి కోలుకున్నాడు. మూత్రపిండాల ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న అతడు.. పూర్తిస్థాయిలో కోలుకున్నాడని కాంబ్లీ ఆరోగ్య పరిస్థితిని సమీక్షిస్తున్న డాక్టర్ వివేక్ త్రివేది తెలిపారు. బుధవారం సాయంత్రం కాంబ్లీ దవాఖాన నుంచి డిశ్చార్జి అయ్యాడు.

## 'నితీశ్.. జీనియస్'

### ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ ప్రశంస

### ఆంధ్ర క్రికెటర్ ఆరో స్థానంలోనే రావాలని సూచన



సిడ్నీ: ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొడుతున్న ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డిపై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ ప్రశంసలు కురిపించాడు. మెల్‌బోర్న్ టెస్టులో ఎనిమిదో స్థానంలో బరిలోకి దిగిన నితీశ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో క్లార్క్ మాట్లాడుతూ... 'నితీశ్ జీనియస్. చిన్న వయసులో అతడి ఆటతీరు అమోఘం. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి చక్కటి సెంచరీతో ఆకట్టుకున్నాడు. అతడికింకా 21 ఏళ్లే. 'బోర్డర్%-%గావస్కర్' సిరీస్ ప్రారంభానికి ముందు అతడి గురించి ఎవరూ పెద్దగా ఆలోచించలేదు. కానీ తన ఆటతీరుతో నితీశ్ అందరినీ ఆకట్టుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లను చూసి అతడు భయపడలేదు. అవసరమైన సమయంలో సంయమనం చూపాడు. టెయిలెండర్లతో కలిసి బ్యాటింగ్ చేయడం అంత సులువు కాదు. కానీ అతడు దాన్ని చేసి చూపాడు. సమయానుకూలంగా బ్యాటింగ్ చేస్తూ పరిణతి చూపాడు. భవిష్యత్తులో అతడు ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడని భావిస్తున్నా. అదే అతడికి మంచిది. బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్‌లో ఇలాంటి చురుకైన కుర్రాడు లభించడం భారత క్రికెట్‌కు మంచి చేస్తుంది. సిడ్నీ టెస్టులో అందరి దృష్టి అతడిపైనే ఉంటుంది' అని అన్నాడు. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో ఫామ్ దొరకబుచ్చుకోలేక తంటాలు పడుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఉద్దేశించి కూడా క్లార్క్ కీలక వ్యాఖ్యలు చేశాడు. జట్టుకు భారమైనట్లు అనిపిస్తే తప్పుకోవడమే మంచిదని అన్నాడు. 'సిడ్నీ టెస్టు నుంచి రోహిత్‌ను తప్పిస్తారని అనుకోవడం లేదు. కానీ అతడి ప్రదర్శన ఏమాత్రం బాగాలేదు. ఈ సిరీస్‌లో అతడి టెస్టు కెరీర్ ముగుస్తుందని అనుకోవడం లేదు. అయితే జట్టును ఇబ్బంది పెడుతూ భారంగా కొనసాగాలని ఏ ఆటగాడు కోరుకోడు' అని క్లార్క్ అన్నాడు.

# సీనియర్లపై గంభీర్ గుర్రు

### టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో విభేదాలు

### కెప్టెన్, కోచ్, సెలక్షన్ కమిటీ మధ్య అసఖ్యత

### అశ్విన్ ఆకస్మిక రిటైర్మెంట్ వెనుక హస్తమెవరిది?

### జట్టులో లుకలుకలపై బీసీసీఐ ఆందోళన





సిడ్నీ: టెస్టులలో వరుస ఓటములు.. సొంతగడ్డపై అవమానకర రీతిలో సిరీస్ (కివీస్ చేతిలో) క్లీన్‌స్వీప్.. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ బెర్తు గల్లంతు! సీనియర్ల వైఫల్యం.. తదితర పరిణామాల అనంతరం మరో వార్త భారత క్రికెట్ అభిమానులను కలవరపాటుకు గురిచేస్తోంది. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా మెల్‌బోర్న్ టెస్టు ఓటమి తర్వాత టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో విభేదాలు పొడచూపాయని జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. పలువురు సీనియర్ ఆటగాళ్ల బాధ్యతరాహిత్యమైన ఆటతీరుపై ప్రధాన కోచ్ గౌతం గంభీర్ తీవ్ర ఆగ్రహంగా ఉన్నాడని.. బాక్సింగ్ డే టెస్టు ముగిసిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో ఇద్దరు ముగ్గురు ఆటగాళ్లతో 'ఇక చేసింది చాలు' (బహుత్ హొగయా!) అని మండిపడ్డట్టు సమాచారం. అంతేగాక గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ, సెలక్షన్ కమిటీ మధ్య కూడా సఖ్యత లోపించిందని.. వీరందరూ ముఖా లు చూసుకోవడానికీ ఇష్టపడనంతగా నొచ్చుకున్నారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

**ఇక ఆడకుంటే వేటే..**

గతేడాది జూలై 9న హెడ్‌కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గంభీర్.. ఆటగాళ్లతో 'సింక్' అవడం కోసం వారి సహజ ఆటతీరుకు భంగం కలిగించకుండా ఉండేందుకు వారికి ఆరు నెలల పాటు సమయమిచ్చాడని, కానీ పలువురు సీనియర్లు పరిస్థితులకు తగ్గట్టుగా కాకుండా తమకు నచ్చినట్టు ఆడి వికెట్‌ను పారేసుకోవడం అతడికి ఆగ్రహం తెప్పించినట్టు తెలుస్తోంది. రెండో టెస్టు నుంచి అందుబాటులోకి వచ్చిన రోహిత్.. ఈ సిరీస్‌లో ఇప్పటి దాకా రెండంకెల స్కోరు చేయలేదు. పదే పదే పుల్‌షాట్లు ఆడబోయి ఔట్ అవుతున్న అతడు.. బాక్సింగ్ డే టెస్టు రెండో ఇన్నింగ్స్ ఆరంభంలో తన సహజ ఆటతీరును పక్కనబెట్టి మరీ ఆడినా మళ్లీ తన బలహీనతను బయటపెట్టుకున్నాడు. ఇక కోహ్లీ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఆఫ్‌స్టంప్ అవతల బంతులను వెంటాడుతూ బలవుతున్నాడు. పెర్త్ టెస్టులో సెంచరీ మినహా ఈ సిరీస్‌లో అతడి ప్రదర్శన దారుణం. రిషభ్ పంత్.. బాధ్యతారాహిత్యమైన షాట్లు ఆడి ఔట్ అవుతున్నాడు. నాలుగో టెస్టు రెండో ఇన్నింగ్స్ సెకండ్ సెషన్‌లో యశస్వీతో బాగానే పోరాడినా మూడో సెషన్‌లో అనవసర షాట్ ఆడటంతో ఆ తర్వాత 34 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి భారత్ ఆలౌట్ అయింది. యశస్వీ, రాహుల్, నితీశ్, వాషింగ్టన్ వంటి ఆటగాళ్లు మినహా మిగిలిన బ్యాటర్ల ప్రదర్శన అంతంత మాత్రమే. ఈ నేపథ్యంలో గంభీర్ సీనియర్ ఆటగాళ్ల ఆటతీరుపై గుర్రుగా ఉన్నాడని.. ఇక నుంచి జట్టు వ్యూహాలు, పరిస్థితులకు తగ్గట్టుగా ఆడని ఆటగాళ్లపై వేటు తప్పదని చెప్పకనే చెప్పినట్టు వినికిడి.

**సెలెక్షన్ విషయాల్లోనూ అసంతృప్తి..**

జట్టు కూర్పు విషయంలోనూ కోచ్, కెప్టెన్, సెలక్షన్ కమిటీ మధ్య మనస్పర్థలు వచ్చినట్టు తెలుస్తోంది. పెర్త్ టెస్టులో గెలిచిన తర్వాత తనకు ఛతేశ్వర్ పుజారా కావాలని, అతడు జట్టులో స్థిరత్వం తీసుకురాగలడని గంభీర్ కోరగా దానికి సెలక్షన్ కమిటీ తిరస్కరించినట్టు తెలుస్తోంది. కొత్త ఆటగాళ్ల వేటలో భాగంగా టీమ్ఇండియా.. పుజారా, రహానే వంటి సీనియర్లను ఏడాది క్రితమే పక్కనబెట్టేసిన విషయం తెలిసిందే. పెర్త్ టెస్టులో హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్‌ను ఆడించడం.. పింక్ బాల్ టెస్టుకు ఆకాశ్‌దీప్‌ను తీసుకోకపోవడం వంటి విషయాల్లో గంభీర్‌తో సెలక్షన్ కమిటీ విభేదించినట్టు వార్తలు వస్తున్నాయి.

**అశ్విన్ ఎందుకు తప్పుకున్నట్టు?**

ఆస్ట్రేలియా సిరీస్ మధ్యలో ఉండగా ఎవరూ ఊహించని విధంగా వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అశ్విన్ రిటైర్మెంట్‌లో గంభీర్ పాత్ర ఏంటని కూడా బీసీసీఐ ఆరా తీస్తోంది. మరోవైపు జట్టులో విభేదాలతో కలత చెందిన అశ్విన్.. వీడ్కోలు పలికినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

**కెప్టెన్, కోచ్.. మాటల్లేవ్!**

జట్టు సెలెక్షన్ విషయంలోనూ రోహిత్, గంభీర్ మధ్య ఏకాభిప్రాయం లేదని సమాచారం. గతంలో ఎవరైనా ఆటగాడిని తుది జట్టులోకి తీసుకోకుంటే రోహిత్.. సదరు ప్లేయర్ దగ్గరకు వెళ్లి అతడిని ఎందుకు తీసుకోలేదో చెప్పేవాడు. కానీ ఇప్పుడు మాత్రం అలా చేయడం లేదట! మాజీ కోచ్ ద్రవిడ్‌తో ఉన్న సఖ్యత.. గంభీర్‌తో లేదని సోషల్ మీడియా కోడై కూస్తోంది. తాజా పరిణామాల నేపథ్యంలో సీనియర్ ఆటగాళ్లతో పాటు గంభీర్ ప్రదర్శనపైనా బీసీసీఐ దృష్టి సారించినట్టు బోర్డు వర్గాల సమాచారం. ఇదే విషయమై బోర్డు ప్రతినిధి ఒకరు స్పందిస్తూ.. 'ఈ సిరీస్‌లో మరో టెస్టు మిగిలుంది. ఫిబ్రవరి-మార్చిలో చాంపియన్స్ ట్రోఫీ ఉంది. ఒకవేళ అప్పటి వరకు జట్టు ప్రదర్శన పురోగతి సాధించకుంటే గంభీర్ స్థానం కూడా సురక్షితం కాదు' అని తెలిపాడు. గంభీర్ సపోర్ట్ స్టాఫ్‌లో భాగమైన బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్ ప్రదర్శనపైనా బీసీసీఐ అసంతృప్తిగా ఉన్నట్టు సమాచారం. సిడ్నీ టెస్టు ముగిసిన తర్వాత రోహిత్, గంభీర్‌తో చర్చించనున్న బీసీసీఐ.. ఈ వివాదాలకు ముగింపు పలకాలని భావిస్తున్నా ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని టీమ్ఇండియా అభిమానులు వాపోతున్నారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

## ప్రజలకు సీఎం, డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు

**ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్ష**

అమరావతి,(క్రైమ్ మిర్రర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో ఏపీ ప్రజలు అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ నూతన ఏడాది అన్నం పెట్టే అన్నదాతల జీవితంలో సుఖ సంతోషాలు తీసుకురావాలని కోరారు. ఈ మేరకు ప్రతిఒక్కరు ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు.'రాష్ట్ర ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. రాష్ట్ర ప్రజలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు రాష్ట్ర పునర్ నిర్మాణానికి అంకితం కావాలని కోరుకుంటూ అందరికి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు' అని సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. ప్రజలందరికీ ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు అని జనసేన పార్టీ పేర్కొంది. 'అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ నూతన ఏడాది ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలు, ఆనందాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నా. గడచిన ఏడాదిలో రాష్ట్ర ప్రజలు విధ్వంస, నియంతృత్వ పాలనను తరిమికొట్టి ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోంది. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. ఎన్నో ఆశలు, ఆనందాలు, సంతోషాలను మోసుకువస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ.. తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు' అని మంత్రి నారా లోకేశ్ ట్వీటారు.

# మహారాష్ట్రలో మావోలకు ఎదురుదెబ్బ

## సీఎం ఫడ్నవీస్ ఎదుట 11మంది మావోల లొంగుబాటు



ముంబయి,(క్రైమ్ మిర్రర్): మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. బుధవారం గడ్చిరోలి జిల్లాలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో ఈ మావోయిస్టులు లొంగిపోయారు. అయితే లొంగిపోయిన వారిలో.. తార్కా సిదం సైతం ఉన్నారు. గడ్చిరోలిలో గతంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండేదని.. అలాంటి ప్రాంతంలో పోలీసులు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గడ్చిరోలి ప్రాంతాన్ని ఛత్తీస్‌గఢ్‌తో అనుసంధానం చేస్తూ.. రహదారిని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే మొబైల్ టవర్లు సైతం నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. ఇక మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు.. ఇటీవల నాగపూర్‌లో ముగిశాయి. ఈ సమావేశాల్లో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ.. గత ఏడాది 33 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారని చెప్పారు. ఇక గడ్చిరోలి జిల్లా ఉత్తర భాగం పూర్తిగా మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వివరించారు. అలాగే 55 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయగా.. 33 మంది లొంగిపోయారని తెలిపారు. మావోయిస్టులపై తమ ప్రభుత్వం పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇక వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేసేందుకు మూడేళ్ల కాలపరిమి విధించుకున్నామని ఈ సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ గుర్తు చేశారు. మరోవైపు గడ్చిరోలి ప్రాంతానికి చెందిన వందలాది యువత పోలీస్ శాఖలో చేరారన్నారు. వారిలో 33 మంది యువకులు మావోయిస్టుల బాధితులు ఉన్నారని వివరించారు. ఇక మావోయిస్టుల అగ్రనేతలు సైతం లొంగి పోయి జనజీవన స్రవంతిలో కలిశారన్నారు. 2026, మార్చి మాసాంతం నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకొంది. అందుకోసం తనదైన శైలిలో ముందుకు వెళ్తుంది. ఇప్పటికే దేశంలోని చాలా రాష్ట్రాల్లో మావోయిస్టుల ప్రభావం భాగా తగ్గిపోయింది. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే.. తెలుగు రాష్ట్రాలు, జార్ఖండ్, బిహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో వారి ప్రాబల్యం దాదాపుగా తుడిచి పెట్టుకుపోయింది. ఇక ఛత్తీస్‌గఢ్‌లో మాత్రం వారి ప్రాబల్యం కొంత స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో ఆ రాష్ట్రంలో సైతం భద్రత దళాలు, స్థానిక పోలీసుల సహాయంతో కూంబింగ్ తీవ్రతరం చేసింది.అందులోభాగంగా పలు ఎన్‌కౌంటర్లు సైతం చోటు చేసుకున్నాయి. ఎన్‌కౌంటర్లలో దాదాపు 27 మంది అగ్రనేతలు మరణించిన విషయం విధితమే. ఇక దేశంలో మావోయిస్టుల నిర్మూలన కోసం .. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ.. కీలక సూచనలు చేస్తున్నారు.

## అమెరికాలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో విషాదం

**జనంపైకి దూసుకొచ్చిన ట్రక్..పదిమంది మృతి**

వాషింగ్టన్,(క్రైమ్ మిర్రర్): అమెరికాలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ లో విషాదం చోటు చేసుకుంది. అమెరికాలోని న్యూ ఓర్లియన్స్‌లో సెలబ్రేషన్స్ చేసుకుంటున్న జనంపైకి వేగంగా వచ్చిన ఓ మినీ ట్రక్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. 30 మంది గాయపడ్డారు. వేకువజామున 3.15 సమయంలో ఈ ప్రమాదం జరిగింది. న్యూ ఓర్లియన్స్?లోని బోర్బన్ స్ట్రీట్, ఇబర్ విల్లీ నైట్ లైఫ్ కల్చర్?కు ఫేమస్. న్యూ ఇయర్ కావడంతో ఈ ఏరియాలో క్రౌడ్ మరింత పెరిగింది. హై స్పీడ్?తో దూసుకొచ్చిన మినీ ట్రక్ ఆ జనంపైకి దూసుకెళ్లడంతో ఆ ప్రాంతమంతా ఆర్తనాదాలతో శోకసంద్రంలో మునిగిపోయింది.అంతేకాదు.. ఈ ప్రమాదానికి కారణమైన ఆ ట్రక్ డ్రైవర్ కాల్పులు జరిపినట్టు కూడా తెలిసింది. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ వాహనం కారు కాదని ట్రక్ అని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పోలీసు కార్లు, అంబులెన్స్?లతో ఆ ప్రాంతం కనిపించింది. ఈ ఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో వందలాది మంది న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చేసుకుంటున్నట్లు అక్కడున్న వారు తెలిపారు. ఎమర్జెన్సీ టీమ్స్ తక్షణమే స్పందించి ట్రాఫిక్ క్లియర్ చేశాయి.

## అణుస్థావరాల జాబితా పరస్పర మార్పు

**ఒప్పందాన్ని మరో ఏడాది పొడిగించిన భారత్, పాక్**

న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్): భారత్, పాకిస్తాన్ తమ దేశాల్లోని అణు స్థావరాల జాబితాను పరస్పరం మార్పిడి చేసుకున్నాయి. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా పాటించాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒకరి దేశంలోని అణు కేంద్రాలపై మరో దేశం దాడి చేయకూడదనే ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఈ జాబితాను అందజేసుకున్నాయి. ఇరుదేశాలు ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తి చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. 'దౌత్యమార్గాల ద్వారా భారత్, పాకిస్థాన్ తమ అణు స్థావరాల జాబితాను పంచుకున్నాయి. ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తయ్యింది. కశ్మీర్ సమస్యతో పాటు సీమాంతర ఉగ్రవాదంపై కూడా రెండు దేశాల మధ్య జాబితా మార్పిడి జరిగింది. ఈ జాబితాను ఇలా ఇచ్చిపుచ్చుకోవడం ఇది వరుసగా 34వ సారి' ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా.. అణు స్థావరాలపై దాడులకు వ్యతిరేకంగా కుదిరిన ఒప్పందం ప్రకారం ఇరు దేశాలు ఈ వివరాలను పరస్పరం అందజేసుకుంటున్నాయి. 1988 డిసెంబర్ 31న ఈ ఒప్పందంపై భారత్, పాక్ సంతకం చేశాయి. ఆర్టికల్–2 నిబంధన ప్రకారం ప్రతి సంవత్సరం అణు స్థావరాల సమాచారం అందజేసుకోవాలి. దీని ప్రకారం 1992 జనవరి 1 నుంచి ప్రతి సంవత్సరం అదే రోజు అణు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయి.

## బోరుబావి నుంచి బాలిక వెలికితీత

**పదిరోజుల తరవాత ఎట్టకేలకు ఆపరేషన్ సక్సెస్**

జయపుర,(క్రైమ్ మిర్రర్): రాజస్థాన్‌లోని కోట్‌పుట్లీ జిల్లాలో ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిన బాలికను అధికారులు.. 10రోజుల తర్వాత ఎట్టకేలకు చిన్నారిని వెలికితీశారు. అనంతరం ఆసుపత్రికి తరలించారు. అయితే, చిన్నారి ప్రస్తుత పరిస్థితి పై అధికారులు ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కోట్‌పుట్లీ జిల్లాలోని కిరాట్‌పుర గ్రామానికి చెందిన మూడేళ్ల చేతన డిసెంబరు 23న తన తండ్రితో కలిసి పొలానికి వెళ్లింది. అక్కడ ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిపోయింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే అధికారులను ఆశ్రయించారు. దీంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి భారీ ఆపరేషన్ చేపట్టారు. తొలుత హుక్‌టెక్నిక్‌తో చిన్నారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. సఫలం కాకపోవడంతో బోరుబావికి సమాంతరంగా సొరంగాన్ని తవ్వారు. ర్యాట్‌హోల్ మైనర్స్‌ను రంగంలో దించారు. పాలింగ్ మిషన్‌తో బోర్‌వెల్‌కు సమాంతరంగా 170 అడుగుల సొరంగాన్ని తవ్వారు. అయినా చేరుకునే మార్గంలో పెద్ద బండరాయి అడ్డుగా ఉండటంతో ఆపరేషన్‌కు ఆటంకం ఏర్పడింది. ఇదే సమయంలో పైప్‌ల ద్వారా లోపలికి ఆక్సిజన్ పంపించడంతోపాటు.. కెమెరాల్లో బాలిక కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించారు. చివరకు 10రోజుల తర్వాత చిన్నారిని బయటకు తీసుకువచ్చారు.

## కొత్త ఏడాది వేళ భారీగా ట్రాఫిక్ ఉల్లంఘనలు

ముంబయి,(క్రైమ్ మిర్రర్): కొత్త సంవత్సరం వేళ భారీ సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకున్న క్రమంలో భారీగా ట్రాఫిక్ ఉల్లంఘనలు నమోదు అయ్యాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో కొత్త ఏడాది సంబరాల వేల పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయి. ఒక్క రాత్రిలోనే 17,800 వాహనదారులు నిబంధనలు ఉల్లంఘించినట్లు పోలీసులు పేర్కొన్నారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నగరంలో పోలీసులు బుధవారం తెల్లవారుజాము వరకూ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి వద్ద నుంచి మొత్తం రూ.89.19 లక్షలను జరిమానా రూపంలో విధించినట్లు చెప్పారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, సిగ్నల్స్ జంప్ చేయడం, డ్రంకన్ డ్రైవ్ కేసులు వీటిల్లో ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా.. నగరంలో 8 మంది అదనపు కమిషనర్లు, 29 మంది డిప్యూటీ కమిషనర్లు, 53 మంది అసిస్టెంట్ కమిషనర్లు, 2,184 మంది ఇన్‌స్పెక్టర్లు, 12 వేలకుపైగా కానిస్టేబుళ్లు రోడ్లపై విధులు నిర్వర్తించారని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

## నాని అనుచరుడు కాళీకి పది వరకు రిమాండ్

**వైద్య పరీక్షల అనంతరం నెల్లూరు జైలుకు తరలింపు**

గుడివాడ,(క్రైమ్ మిర్రర్): మాజీ మంత్రి కొడాలి నాని ప్రధాన అనుచరుడు, కృష్ణా జిల్లా వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీకి న్యాయస్థానం రిమాండ్ విధించింది. గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం పోలీసులు ఆయన్ను గుడివాడ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చారు. ఈ నెల 10 వరకు కోర్టు ఆయనకు రిమాండ్ విధించింది. ఆ తర్వాత నిందితుడు కాళీని పోలీసులు నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు. వైకాపా అధికారంలో ఉండగా గుడివాడ తెదేపా కార్యాలయం, ఆ పార్టీ నేత రావి వెంకటేశ్వరరావుపై దాడి కేసులో కాళీ కీలక సూత్రధారి. 2022 డిసెంబరు 25న రాత్రి.. కాళీ తన అనుచరులతో కలిసి తెదేపా కార్యాలయం, రావిపై పెట్రోల్ ప్యాకెట్లతో దాడి చేశారు. ఈ సంఘటనపై రావి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేసినా నాటి అధికార పార్టీ ప్రోద్బలంతో నిందితులను అరెస్టు చేయలేదు. పైగా రావి వర్గీయులు, ఇతర తెదేపా నాయకులపై ఎదురు కేసులు నమోదు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సంఘటన వీడియోలను పోలీసులు పరిశీలించి హత్యాయత్నం సెక్షన్‌ను జోడించారు. ఈ క్రమంలో డిసెంబరు 4న పది మంది నిందితులను ఏకకాలంలో అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత మరో ముగ్గురిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ముఖ్య నిందితుడైన కాళీ.. అస్సాం రాష్ట్రంలో చేపల వ్యాపారం చేస్తున్నాడని గుర్తించి పక్కా ప్రణాళికతో మంగళవారం అదుపులోకి తీసుకుని గుడివాడకు తీసుకొచ్చారు. నేడు వైద్యపరీక్షల అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు.

## జనసేన కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు

**కేక్ కట్ చేసిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు**

విజయనగరం,(క్రైమ్ మిర్రర్): నూతన సంవత్సరం–2025లో జిల్లా ప్రజలంతా సుఖః సంతోషాలతో ఉండాలని జనసేన నాయకులు అవనాపు విక్రమ్, డాక్టర్ అవనాపు భావన దంపతులు ఆకాంక్షించారు. విజయనగరం బాలాజీ నగర్ లోని జనసేన కార్యాలయంలో బుధవారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో అవనాపు విక్రమ్ భావన పాల్గొని కేక్ కట్ చేసి, వీర మహిళలు, జనసైనికులు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ మనం ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నప్పటికీ ఆరు నెలల క్రితమే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం ద్వారా నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయని అన్నారు. గత ఆరునెలలుగా అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కనులుగా చేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అడుగులు ముందుకు వేస్తున్నారని అన్నారు. జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్ని జిల్లాలలో పర్యటన చేస్తామని, అక్కడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రకటించడం 2025 వ నూతన సంవత్సరంలో శుభపరిణామమని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల్లో ఉండడం, అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు దూరంగా జరగడం కాదని, నాయకుడు నిత్యంలో ప్రజల్లో ఉండాలని పవన్ కళ్యాణ్ సంకల్పించడం గొప్ప అంశమని అన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పని చేయడం గొప్ప అవకాశమని, వీరమహిళలు, జనసైనికుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని అవనాపు విక్రమ్ అన్నారు. జిల్లాలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపిన డాక్టర్ అవనాపు భావన , ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్తున్నారని, వారి ఆశయాలకు అనుగుణంగా అంతా కలిసి కట్టుగా పనిచేసి, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని భావన కోరారు. కార్యక్రమంలో వీర మహిళలు, జనసైనికులు, అవనాపు అభిమానులు పాల్గొని భావన విక్రమ్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆదానీతో విద్యుత్ ఒప్పందం రద్దు

**తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం**



చెన్నై,(క్రైమ్ మిర్రర్): అదానీ కంపెనీతో విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం బుధవారం వెల్లడించింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకునేందుకు అదానీ భారీ కుంభకోణానికి పాల్పడ్డారని ఇటీవల అమెరికా పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (ఐఈఎస్ఎల్)తో స్మార్ట్ మీటర్ల సేకరణ కోసం తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ ( టీఎన్‌పీడీసీఎల్) చేసుకున్న ఒప్పందాన్ని స్టాలిన్ ప్రభుత్వం రద్దు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అధిక ధరలను కోట్ చేశారని, అందుకే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి.కేంద్ర ప్రభుత్వ పథకం కింద 2023 ఆగస్టులో నాలుగు ప్యాకేజీలుగా టెండర్లు జరిగాయి. చెన్నై సహా ఎనిమిది జిల్లాలను కవర్ చేసే టెండర్‌లో ప్యాకేజీ 1కి కి అదానీ సంస్థ 82 లక్షలకు పైగా స్మార్ట్ మీటర్లను పంపిణీ చేసేందుకు ఒప్పందం కుదిరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. అదానీ సంస్థ కోట్ చేసిన ధర అధికంగా ఉన్నందున డిసెంబర్ 27, 2024న టెండర్‌ను రద్దు చేసినట్లు వెల్లడించాయి. మరో మూడు ప్యాకేజీల టెండర్లను కూడా రద్దు చేశామని తెలిపింది. మరోసారి టెండర్లను ఆహ్వానించే అవకాశం ఉందని పేర్కొన్నాయి.2020–2024 మధ్య లాభదాయకమైన సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకోవడం కోసం అదానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులకు రూ.2029 కోట్ల ముడుపులు ముట్టజెప్పడం లేదా ఇస్తానని వాగ్దానం చేయడం వంటి చేశారని అమెరికా న్యాయశాఖ అక్కడి కోర్టుకు తెలియజేసింది. సెకితో విద్యుత్ సరఫరా ఒప్పందాలు కుదుర్చుకునేలా ఆ వ్యక్తులు పలు రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలను ఒప్పించారు.

## కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయం

**ఎరువుపై మరింత సబ్సిడీ**



న్యూఢిల్లీ(క్రైమ్ మిర్రర్): ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ 2025 సంవత్సరంలో తొలిసారి సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. డీఏపీ ఎరువుపై రైతులకు ఇచ్చే సబ్సిడీని మరింత పెంచాలని నిర్ణయించింది. డీఏపీపై అదనపు భారాన్ని కేంద్రమే భరించనుంది. ఇకపై ఒక 50 కిలోల డీఏపీ బస్తా రూ.1350 కే లభ్యం కానుంది. కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చూకూరనుంది. అదేవిధంగా 'ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ'కి కేంద్రం రూ.800 కోట్ల నిధిని ఏర్పాటు చేసింది. అంతేగాక పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని నిర్ణయించింది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న పలు ముఖ్యమైన ప్రాజెక్టులపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు ఓ ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలని కూడా సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది.

## పోరాడుతూ మరణించాలంతే!

"తల్లి ఆశీర్వాదం బిడ్డకు ఎప్పుడూ తోడుంటుందంటారు. కానీ నా బిడ్డ విషయంలో మాత్రం అది శాపంగా మారింది" అంటోంది ఓ తల్లి. మరి ఆమె ఆశీర్వాదం తన బిడ్డకు ఎందుకు శాపంగా మారిందో తెలుసుకోవాలంటే 'గాంధారి' సినిమా చూడాల్సిందే. బాలీవుడ్ కథానాయిక తాప్సి ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. దేవాశిశ్ మఖిజా తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ మొదలైనట్లు తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఫొటోల్ని పంచుకుంది తాప్సి "సమయం వచ్చినప్పుడు నేను యుద్ధరంగంలో వీరోచితంగా పోరాడుతూ మరణించాలి. కానీ ఎప్పుడూ శత్రువుల ముందు భయం ప్రదర్శించొద్దు. ఇప్పుడు పోరాటం ప్రారంభిద్దాం" అని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో ప్రతీకారం తీర్చుకునే ఓ శక్తిమంతమైన తల్లిగా కనిపించనుందామె. ఈ చిత్రాన్ని కనికా థిల్లాన్ నిర్మిస్తోంది. త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నట్లు తెలిపింది చిత్రబృందం.




# ఈసారి ఆ తప్పు జరగదు..



ప్రభాస్ 'సలార్' సినిమా విడుదలై ఏడాది పూర్తయింది. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 700కోట్ల వసూళ్లను రాబట్టిన విషయం తెలిసిందే. ఈ సినిమా చివర్లో దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2 %-% శౌర్యాంగపర్వం'ను కూడా ప్రకటించేశాడు. దాంతో అభిమానులు సెకండ్ పార్ట్ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు.ఈ నేపథ్యంలో వారందరికోసం 'సలార్ 2' అప్‌డేట్‌ని ఇచ్చేశారు ప్రశాంత్‌నీల్. ఆయన మాట్లాడుతూ ' 'సలార్' భారీ విజయాన్ని సాధించినా.. ఒక దర్శకుడిగా ఆ సినిమా విషయంలో పూర్తి సంతృప్తిగా లేను. ఎక్కడో 'కేజీఎఫ్' ఛాయలు ఆ సినిమాలో కనిపిస్తుంటాయి. 'సలార్ 2 %-% శౌర్యాంగపర్వం'లో మాత్రం ఆ తప్పు జరగదు. ఓ కొత్త సినిమాను ప్రేక్షకులు చూస్తారు.' అని చెప్పుకొచ్చారు.ఇంకా మాట్లాడుతూ 'ఈ కథ రాసుకున్నప్పుడే రెండు భాగాలుగా తీయాలని నిర్ణయించుకున్నా. ఎందుకంటే ఇది దేవా- వరదా అనే ఇద్దరు స్నేహితుల కథ. మలుపులు, కుదుపులు లేకపోతే కథ రక్తికట్టదు. స్నేహం సాఫీగా సాగితే కిక్కుండదు. అందుకే.. కష్టమైనా సరే.. వారిద్దర్నీ విడగొట్టాలి. వారి మధ్య ఓ పెద్ద అపార్థం సృష్టించాలి. ఒకరినొకరు అపార్థం చేసుకోవాలి. శత్రువులుగా మారాలి. ఈ తర్వాత ఏమైంది? అనేది తెరపైనే చూడాలి. దాన్ని ఇప్పుడే రివీల్ చేయలేను.' అంటూ నవ్వేశారు ప్రశాంత్‌నీల్.

## అది నిజంగా నా విజయమే

'యానిమల్'కి ముందు కూడా త్రిప్తి డిమ్రీ సినిమాలు చేసింది. కానీ గుర్తింపు రాలేదు. కానీ 'యానిమల్' తర్వాత రాత్రికి రాత్రి స్టార్ అయి కూర్చుంది. రీసెంట్‌గా ఈ అందాలభామ మరో అఛీవ్‌మెంట్ కూడా సాధించింది. బాలీవుడ్‌లో తన తోటి హీరోయిన్లందర్నీ వెనక్కు నెట్టి నంబర్‌వన్‌గా నిలిచింది. ఇది ఎలా సాధ్యం? అనుకుంటున్నారా!.. అసలు విషయం ఏంటంటే.. అసలే బాలీవుడ్‌లో స్టార్స్ తాకిడి ఎక్కువ. వారందరినీ దాటుకొని గూగుల్ సెర్చ్‌లో నంబర్‌వన్‌గా నిలిచింది త్రిప్తి డిమ్రీ. ఇది కూడా తక్కువ విషయమేం కాదు. ఈ పరిణామంపై తెగ సంబరపడిపోతున్నది ఈ అందాలభామ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నా గురించి తెలుసుకోవాలని ఇంతమంది ఉత్సాహపడ్డారంటే అది నిజంగా నా విజయమే. ఈ క్రేజ్‌కి కారణం 'యానిమల్'. థ్యాంక్యూ సందీప్ సార్. 'యానిమల్ 2' కోసం ఎదురు చూస్తున్నా. అందులోనూ అందరూ మెచ్చేలా నా పాత్ర ఉంటుంది.'





## క్రికెట్‌కి సచిన్.. ఇండియన్ సినిమాకు శంకర్

'శంకర్‌గారు కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా. క్రికెట్‌కు సచిన్ ఎలాగో, ఇండియన్ సినిమాకు శంకర్‌గారు అలా. అలాంటి శంకర్‌గారితో పనిచేయడం నా అదృష్టం. నానుంచి సోలో ఫిల్మ్ వచ్చి అయిదేళ్లయింది. ఇది నాకు ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశపరచదు.' అని రామ్‌చరణ్ అన్నారు. ఆయన హీరోగా రూపొందుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఎస్.శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా సినిమా జనవరి 10న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ అమెరికా డల్లాస్‌లో గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి అగ్ర దర్శకుడు సుకుమార్ అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "రంగస్థలం'కు రామ్‌చరణ్ జాతీయ అవార్డు తీసుకుంటాడని ఆశించా. కానీ రాలేదు. అయితే.. 'గేమ్ చేంజర్' ట్కక్లైమాక్స్ చూశాక, ఈ సినిమాలోని రామ్‌చరణ్ నటనకు పక్కాగా జాతీయ అవార్డు వస్తుందనిపించింది.' అని తెలిపారు. 'మా సంస్థలో ఇది 50వ సినిమా. ఇంత పెద్ద బడ్జెట్ సినిమా తీయడం ఇదే ప్రథమం. శంకర్‌గారి సినిమా సెల్‌ఫోన్‌లో చూస్తే ఫీల్ రాదు. దాన్ని బిగ్ స్క్రీన్‌పైనే ఎక్స్‌పీరియన్స్ చేయాలి.రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ అంశాలు ఈ సినిమాలో చాలా కనిపిస్తాయి. శంకర్‌గారు అన్నీ తానై నడిపించారు. ఈసారి మామూలుగా కొట్టడంలేదు. గట్టిగా కొట్టబోతున్నాం.' అని దిల్‌రాజు నమ్మకం వ్యక్తం చేశారు. శంకర్ మాట్లాడుతూ 'పోకిరి, ఒక్కడు లాంటి మాస్ మసాలా సినిమా చేయాలి.. కానీ అందులో కూడా నా మార్క్ ఉండాలి అనుకొని ఈ 'గేమ్‌ఛేంజర్' చేశాను. ప్రభుత్వోద్యోగి, పొలిటీషియన్ మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా. రామ్‌చరణ్ సెటిల్డ్‌గా చేశాడు. పంచెకట్టులో అప్పన్నగా అదరగొట్టేశాడు. ఈ సినిమాకి అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. రేపు ఆ కష్టాన్ని తెరపై చూస్తారు.' అని శంకర్ చెప్పారు. ఇంకా అంజలి, సంగీత దర్శకుడు తమన్, నిర్మాత అనిల్ సుంకర, డైరెక్టర్ బుచ్చిబాబు, ఎస్‌జే సూర్య కూడా మాట్లాడారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.